18 సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 6 అక్టోబర్ 2024 పేజీలు : 12


## వికారాబాద్‌లో ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(అక్టోబర్ 05) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలను శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ కుమార్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతితో కలిసి ఆయన చిత్రా పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ఎంఎల్ఎ, ఎంపి, రాష్ట్ర, కేంద్ర మంత్రిగా పేద, బడుగు బలహీనర్గాలకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సి వెల్ఫేర్ అధికారి మల్లేశం, డిపి ఆర్ఓ చెన్నమ్మ, ఎస్సి కార్పొరేషన్ మేనేజర్ బాబు మోజస్, ఎఒ పర్వీన్ కాతూన్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో జోరుగా... మద్యం దందా.!



- పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు
- నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు
- పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు

2లో

### శంషాబాద్ నూతన పురపాలక సంఘం కార్యాలయం ప్రారంభం

మూసీ సుందరీకరణకు అందరూ సహకరించాలి : శ్రీధర్ బాబు



6లో




## నామ రూపాల్లేకుండా...

# నాలాను మింగిన 'శ్రీ భువి'



నాలా (సహజ సిద్ధంగా పారే కాలువ) ద్వారా వచ్చే నీటి వసతులకు అడ్డంగా ప్రహరి కట్టిన దృశ్యం

2లో

- లక్ష్మణ చెరువుకు వెళ్లే కాలువ కనుమరుగయ్యేలా...
- నాలాకు అడ్డంగా ప్రహరీ గోడ నిర్మాణం
- శ్రీభువి ఫార్మాసిటీ వెంచర్ యజమాని నిర్వాకం
- చెరువులు, కుంటల కబ్జాలదారులపై ఓవైపు ప్రభుత్వం కొరడా ఝులిపిస్తున్నా...
- ఇక్కడ మాత్రం చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు.!
- ఉన్నతాధికారులు స్పందించాలని స్థానికుల డిమాండ్

చెరువులు, కుంటలు, వాటిల్లోకి నీరు తీసుకువచ్చే నాలాలు, కాలువల రక్షణే ధ్యేయంగా ఓ వైపు రాష్ట్రంలో హైడ్రా కొరడా ఝులిపిస్తుంటే... ఇవేమీ తమకు వర్తించవన్నట్లు... యాచారం మండలంలో మాత్రం ఓ రియల్ ఎస్టేట్ సంస్థ యధేచ్ఛంగా నాలాను నామరూపాలు లేకుండా నమిలి మింగేసింది. ఇదంతా ప్రధాన రహదారికి పక్కనే ప్రత్యక్షంగా కనిపిస్తున్నా... ఇరిగేషన్ అధికారులు మాత్రం నిద్రమత్తు విడవడం లేదు. ఇంతటి కీలక సమయంలో కూడా అధికారులు పట్టించుకోవడం లేదంటే... భారీ మొత్తంలో చేతులు తడిసి ఉండాయంటూ స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని మేజర్‌న్యూస్‌కు సమాచారం ఇచ్చారు.

## దసరా పండుగలోపు 317జీవోపై తీపి కబురు



- సమాజానికి మేలుకొలిపే గొప్ప కార్యక్రమం
- ప్రభుత్వం నూతన విద్యావిధానం తెచ్చే ఆలోచన
- ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి
- ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మాన సభ

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 5) : దసరా పండుగ లోపు 317 జీవోపై ఉపాధ్యాయులకు తీపి కబురు చెప్పేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుం టుందని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈసభకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, పరిగి, తాండూర్ ఎమ్మెల్యే రాంమ్మోహన్‌రెడ్డి, మనోహర్ రెడ్డిలతో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఉపాధ్యాయులకు గౌరవం దక్కేలా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. సమాజానికి మేలుకొలిపే గొప్ప కార్యక్రమమని తెలిపారు. ఉపాధ్యాయులను గుర్తించుకోవడం గౌరవం, బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పట్టిష్టపర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలకు ఉన్న ఆకర్షణ ప్రభుత్వ పాఠశాలలకు ఎందుకు తీసుకురాలేకపోతున్నామని అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బీఈడీ పూర్తి చేసి డీఎస్సీ ద్వారా అర్హత పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రైవేట్ పాఠశాలల్లో డిగ్రీలు చదివిన ఉపాధ్యాయులే ఉంటారన్నారు. ప్రభుత్వబడులను పూర్తిస్థాయిలో బలోపేతం చేసే కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. గత పదేళ్లలో విద్యపై సమీక్ష చేయకుండా విద్యవ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ప్రపంచస్థాయిలో ఉన్న కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా చేయాలని కేబినెట్ సబ్‌కమిటీలో చర్చిస్తున్నట్లు, సబ్ కమిటీలకు ఉపాధ్యాయుల సలహాలు అందించాలని సూచించారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని

మిగతా 2లో

## రైతులనే కాదూ సబ్బండ వర్గాలను మోసం చేస్తున్న చిట్టి నాయుడు



- డిసెంబర్ 9న ఋణమాఫీ అని పది నెలలు అయింది
- 15 వేల రైతు భరోసా,500 బోనస్ ఎక్కడ
- కందుకూరు రైతు ధర్నాలో కేటీఆర్ ధ్వజం
- కందుకూరు మొదలైన రైతు ధర్నా రాష్ట్రం మొత్తం వ్యాపిస్తుంది
- మూసి బూటీకేషన్ కాదు లూటికేషన్ మాత్రమే
- రెడ్డి కుంటలో ముందు నీ అన్న ఇల్లు కూల్చు తర్వాత పేదల ఇళ్లు కూల్చు
- ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే సబితారెడ్డి

6లో

## ఇంటింటికి వేళ్ళి సభ్యత్వం నమోదు చేయాలి

### – బీజేపీ జిల్లా ఉపాద్యడు కమ్మరి భూపాలాచారి



చౌదరిగూడ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05) : ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా ఇప్పటికే అవతరించిన భారతీయ జనతా పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాద్యక్షుడు కమ్మ్రరి భూపాలాచారి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నాడు చేపట్టిన సభ్యత్వ నమోదులో భాగంగా పలువురి సభ్యత్వాన్ని స్వయంగా నమోదు చేసిన భూపాలాచారి ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సబ్‌కా సాత్–సబ్‌కా వికాస్ లక్ష్యంగా దేశాన్ని ముందుకు నడుపుతుందని అన్నారు. దేశాన్ని బలోపేతం చేసే క్రమంలో పార్టీని కూడా బలోపేతం చేసేందుకు బీజేపీ అధిష్ఠానం చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొనాలన్నారు. సభ్యత్వం నమోదు చేయడం కోసం ప్రతి ఇంటికీ వెళ్లి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ... సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలు మెరుగు పడుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో సభ్యత్యం కల్గిన ఏకైక పార్టీ బీజేపీ ఒక్కటేననిఅన్నారు. భూతుస్థాయిలో ఎక్కువ సంఖ్యలో సభ్యత్వాన్ని నమోదు చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యాక్రమంలో నాయకులు రామ్‌లక్ష్మన్, వెంకటేశ్, రామకృష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

## నామ రూపాల్లేకుండా...

# నాలాను మింగిన 'శ్రీభువి'



*కాలువను నామరూపాలు లేకుండా చేసిన దృశ్యం*

యాచారం, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05) : మండల కేంద్రానికి 3–4 కిలోమీటర్ల దూరంలోని చింతపట్ల లక్ష్మణ చెరువు చుట్టుపక్కల గ్రామాలకు జీవనాధారం. దాదాపు వెయ్యి ఎకరాల పరివాహక ప్రాంతం కల్గిన ఈ చెరువులోకి కాలువల ద్వారా భారీగా నీరు వచ్చి చేరుతుంది. ఇదిలా ఉంటే... చింతపట్ల రెవెన్యూ పరిధిలోని 581, 582, 583, 584 తదితర సర్వే నెంబర్లలో శ్రీ భువి పేరుతో ఓ రియల్ ఎస్టేట్ సంస్థ వెంచర్‌ను ప్లాన్ చేసింది. ఈ మొత్తం వెంచర్ మధ్యలోనుంచి లక్ష్మణ చెరువులోకి వెళ్లే వర్షపునీటి కాలువ (నాలా)ఉంది. ఈ కాలువను నామరూపాలు లేకుండా చేసిన సంస్థ నిర్వహకులు కాలువ నీటి కోసం నామమాత్రంగా చిన్న చిన్న పైపులు పెట్టి చేతులు దులుపుకున్న వెంచర్ యజమానులు నాలాకు అడ్డంగా ప్రహరి కట్టేందుకు బేస్‌మెట్ సిద్ధం చేసుకున్నారు. ఇప్పుడు ఈ పరిణామమే చర్చనీయాంశంగా మారింది. భారీగా వచ్చే వరద నీరును చెరువులోకి చేర్చే కాలువను మొత్తం పూడ్చివేస్తే... చెరువులోకి నీరు ఎలా వస్తుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ కారణంగానే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరద నీరు చెరువులోకి సాఫీగా చేరుకునే పరిస్థితి లేక రోడ్డుపై నిలిచిన క్రమంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గిందని స్థానికులు వాపోతున్నారు.

**చేష్టలుడిగిన ఇరిగేషన్ అధికారులు**

రోడ్డు పక్కనే ఓ భారీ నాలా (కాలువ)ను మూసి వేస్తూ ప్రహరి కట్టేందుకు రంగం సిద్దమవుతుంటే... అన్నీ చూస్తున్న ఇరిగేషన్ అధికారులు చేష్టలుడిగి వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంజానీ కొడుతున్న స్థానిక ఇరిగేషన్ అధికారుల తీరుపై ఇప్పటికే తాము ఫిర్యాదు కూడా చేశామని సమీప గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ఫిర్యాదు చేసినప్పుడు హడావుడి చేయడం మినహా శాశ్వత పరిష్కారం దిశగా స్థానిక అధికారులు చర్యలు చేపట్టడం లేదని వారు వాపోతున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**నేతన్నల ఉపాది గల్లంతు**

శ్రీభుమి ఫార్మాసిటీ వెంచర్ వేస్తున్న పై మొత్తం సర్వే నెంబర్లలో గౌడ్ అన్నలకు ఉపాధి కల్పించే ఈత చెట్లు ఉండేవని, నిబంధనలకు విరుద్ధంగా వాటన్నింటినీ తొలిగించి తమకు బ్రతుకుదెరువు లేకుండా చేశారని గీత కార్మికులు గోడుమంటున్నారు. మండల కేంద్రానికి సమీపంలో ఇంత తతంగం జరుగుతుంటే... సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమాలకు అధికారులే అండగా నిలుస్తున్నారేమోననే విమర్శలు కూడా స్థానికుల నుంచి వినిపిస్తుంది. ఇకనైనా సంబంధిత శాఖల ఉన్నధికారులు స్పందించి లక్ష్మణ చెరువుకు నీటిని తీసుకువచ్చే నాలా కబ్జా నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

## దసరా పండుగలోపు

# 317జీవోపై తీపి కబురు

***మొదటిపేజీ తరువాయి...*** కొనియాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసేలా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. 317జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు దసరా పండుగలోపు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించిందని, ఈనెల 9నుంచి కొత్త ఉపాధ్యాయుల నియమాకం ఉంటుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆర్థిక వ్యవస్థ ఆస్తవ్యస్తంగా మారిందని, గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయుల కృషి ఉందని తెలిపారు. ఎంతస్థాయికి ఎదిగిన ఉపాధ్యాయులను గుర్తించుకుంటామని తెలిపారు. పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్దికి కృషి చేస్తుందని, కొత్త విద్యావిధానం తెచ్చి 12వ తరగతి వరకు విద్యనందించేందుకు శ్రీకారం చుట్టనుందని తెలిపారు. మోడల్ స్కూల్స్‌ను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.... ఉపాధ్యాయులకు దేశ దిశ మర్చే సత్తా ఉందని, పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఉపాధ్యాయులను గౌరవించడం మనందరిది బాధ్యత అని తెలిపారు. తాను ఎంపీపీగా ఉన్నప్పటి నుంచి ఉపాధ్యాయులను సన్మానిస్తున్నట్లు గుర్తు చేశారు. 317జీవో రద్దు చేసి ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చూడాలని మంత్రి శ్రీధర్‌బాబుకు విన్నవించారు. హెచ్‌ఆర్సీ విధానం చేవెళ్ల వరకు కలపాలన్నారు. నియోజకవర్గంలో రోడ్లన్ని అధ్వాన్నంగా మారారయని, అధిక నిధులు కేటాయించి రోడ్లు పూర్తి చేయిస్తారని ఆశీస్తున్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మైనింగ్ యాక్ట్ నిధులు రూ.540కోట్లు మంజూరు చేయాలని మంత్రికి విన్నవించారు.అనంతరం నియోజకవర్గంలోని 1350మంది ఉపాధ్యాయులకు మెమోంటో అందించి శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎస్టీఎఫ్ అధ్యక్షులు పోచయ్య, ఆర్డీవో సాయిరాం, నియోజకవర్గం నాయకులు పామెన భీంభరత్, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# పల్లెల్లో జోరుగా... మద్యం దందా.!

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 05) : పల్లెల్లో మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. అక్రమంగా సాగుతున్న మద్యం అమ్మకాలను కట్టడి చేయడంలో అధికారులు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ఇష్టానుసారంగా బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు కొనసాగడంతో పచ్చని పల్లెల్లో చిచ్చు రేపుతోంది. దీంతో పల్లెల్లో కూలీల జీవితం ఛిద్రమవుతూ పల్లె బతుకులు అగమ్యగోచరంగా మారుతున్నాయి. యథేచ్ఛగా మద్యం అమ్మకాలు జరుగుతున్నా.. ఎక్సైజ్ అధికారుల తీరు పలు విమర్శలకు దారి తీస్తుంది. అధికారుల కనుసన్నల్లోనే మద్యం వ్యాపారం బహిరంగంగా సాగుతుందనే ఆరోపణలు లేకపోలేదు. డబ్బు సంపాదనలో మద్యం మాఫీయా రూటే సపరేటు. మద్యం అమ్మకాల అనుమతుల కోసం వందల సంఖ్యలో టెండర్‌లు వేసి కోట్ల రూపాయలు ఖర్చు చేసిన మద్యం వ్యాపారులు నయా దందాకు తెరలేపుతున్నారు. టెండర్‌లలో తమకు దక్కిన మద్యం దుకాణాల్లోనే టెండర్‌ల ద్వారా పోయిన నష్టాన్ని భర్తీ చేసుకొని మరింత లాభాలు పొందేందుకు మంచి పన్నాగమే పన్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ఎక్కడిక్కడ మద్యం వ్యాపారులందరూ అమాయక ప్రజలు నిలువునా దోచుకుంటున్నారు. వీరి ధన దాహం తీర్చుకునేందుకు పచ్చని పల్లెలను టార్గెట్‌గా చేసుకొని గ్రామాల్లో బెల్టు దుకాణాలను ప్రోత్సహిస్తున్నారు. చిన్న, చిన్న గ్రామాల్లో సైతం హై బ్రాండ్ లిక్కర్ అందుబాటులో ఉందంటే..ఎక్సైజ్ అధికారుల తీరు ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది. కొడంగల్ నియోజకవర్గంలో మద్యం సిండికేట్ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఇక కొడంగల్ మండల పరిధిలోని పల్లెల్లో బెల్టు షాపుల రూపంలో మద్యం ఏరులై పారుతుంది. మద్యం మాఫీయా అండదండలతో గ్రామాల్లో కుటీర పరిశ్రమల్లా బెల్టు షాపులు వెలుస్తున్నాయనే ఆరోపణలు వెలువడుతున్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు

నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నా అడిగే నాథుడే కరువయ్యాడు. ఎక్సైజ్ అధికారుల చేతులు తడుపుతూ మద్యం సిండికేట్ చేస్తున్న దందా అంతా ఇంతా కాదు. వైన్ షాపులో వ్యాపారులు ఈ బెల్టు దుకాణాలకు విక్రయించే మద్యం ధర ఎమ్మార్పీ కంటే ఎక్కువగా ఉంటుంది. అక్కడి నుంచి అధిక ధరకు మద్యం కొనుగోలు చేసి తమ గ్రామాల్లోని బెల్టు దుకాణాల్లో మరింత ఎక్కువ ధరకు అమ్ముకోవడం పరిపాటిగా మారింది. మద్యం వ్యాపారులు బెల్టు షాపుల నిర్వామకుల నుంచి క్వాటర్‌పై రూ.10, ఆఫ్‌పై రూ.20, బీరుపై రూ.20 అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక బెల్టు షాపుల నిర్వాహకులు ఒక్కో బాటిల్‌కు రూ.20 నుంచి రూ.30 అంతకుపైగా ఇష్టానుసారంగా విక్రయాలు కొనసాగిస్తూ ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారు. కొడంగల్ మండలంలోని ప్రతీ గ్రామంలో 5 నుంచి 10 బెల్టు షాపులు కొనసాగుతున్నాయంటే అతిశయోక్తి కాదనే చెప్పవచ్చును.

బానిస అవుతున్న యువత

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపుల నిర్వాహణతో ప్రధానంగా యువత పెడదారిలో పయనిస్తుంది. ఎంతో విలువైన తమ భవిష్యత్తును అభాసుపాలు చేసుకుంటుంది. గ్రామాల్లో రాత్రి సమయంలో మద్యం అమ్మకాలు చేయడంతో యువత మద్యం మత్తులో ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు. మద్యం మత్తులో వాహనాలు నడిపి కొన్ని సందర్భాల్లో విలువైన ప్రాణాలను కూడా యువత పోగొట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో భార్యాభర్తలు గొడవలు పడి మద్యం మత్తులో క్షణికావేశంలో ఏం జరిగింది అని తెలుసుకునే లోపే ఘోరం జరిగిపోతుంది. దీంతో మద్యం చిచ్చుతో పల్లె బతుకులు ఛిద్రమౌతుంది.

**అధికారుల అండదండలతో విక్రయాలు**

**–బుస్స చంద్రయ్య, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు**




గ్రామాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు ఎక్సైజ్ అధికారుల అండదండలతో యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. బెల్టు షాపుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కొడంగల్ మండలంతో పాటు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో హోటల్, కిరాణా షాపులు బెల్టు షాపులుగా తయారవుతున్నా.. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. బెల్టు షాపుల్లో రాత్రి, పగలు తేడా లేకుండా కొనసాగుతున్న మద్యం విక్రయాలతో గొడవలకు దారి తీస్తుంది. పచ్చని సంసరాల్లో చిచ్చు పెడుతుంది. మద్యం పల్లె బతుకులను ఛిద్రచేయడంతో పాటు యువతను పెడదారి పట్టిస్తుంది. ఇప్పటికైనా బెల్టు షాపులపై చర్యలు తీసుకొని మద్యం మాఫీయా వ్యాపారాన్ని కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

సూర్య
www.suryaa.com



# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

● మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి క్షేత్రంలో భక్తులకు శనివారం అన్నదానం నిర్వహించారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అక్కంపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రధానార్చకులు వాదిరాజ్ జోషి వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వదించి మరేన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసిన అనంతరం ఆలయ చైర్మన్ హన్మంత్ రావు అన్నదానం నిర్వహించిన మాజీ సర్పంచ్ దంపతులను ఘనంగా సన్మానించారు. సందర్భంగా మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ పూజారులు భక్తులు జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పగిడిపల్లి వెంకటేష్, అన్నారం మాజీ సర్పంచ్ పకిరుప్ప, నారాయణరెడ్డి, శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యకమాలలో భాగంగా దోమ మండల పరిషత్ కార్యాలయం నందు కేంద్ర మంత్రి పార్లమెంటు సభ్యులు కీర్తి శేషులు గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఈ జి ఏస్ సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మహేశ్ బాబు, ఎంపీఓ సోమలింగం, పర్యవేక్షకులు నరేందర్, ఏపిఓ దస్థయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఈ జి ఏస్ సిబ్బంది, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న నిందితురాలు అరెస్టు



ధారూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః మండల కేంద్రంలో ధారూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్లో కోట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీకాంత్‌ని చంపిన కేసులో పరారీలో గల నిందితు రాలు అయిన అనిత ను శనివా రం ఆమె అమ్మ వారి ఊరి కౌకుంట్ల లో పట్టుకొని, ధారూర్ సర్కిల్ అఫ్ఫీసులో విచారించగా అనిత తాను చేసిన నేరమును ఒప్పుకోగా ఆమె ను అరెస్ట్ చేసి వికారాబాద్ కోర్ట్ నందు హాజరు పరిచినట్లు సీఐ భీమ్ కుమార్ తెలిపారు. వీరితోపాటు కోట్ పల్లి ఎస్ఐ స్రవంతి పోలీస్ సిబ్బంది వున్నారు.

## తాండూరు విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలి




ఎస్‌సికు పిర్యాదు చేస్తున్న అబ్దుల్ రజాక్

వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః భూ వివాదం కోర్టు కేసులో కొనసాగుతున్నప్పటికి విద్యుత్ మీటరు ఎలా ఇస్తారని అబ్దుల్ రజాక్ ప్రశ్నించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌సి అధికారికి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాండూర్ పరిధిలోని సర్వే నెంబర్ 51లో గల భూమి కోర్ట్‌లో కేసు ఉన్నప్పటికి కూడా కొత్త విద్యుత్ మిటర్ మంజూరు చేశారని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు విద్యుత్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని విద్యుత్ శాఖ అధికారుల పై మండిపడ్డారు. చట్టవిరుద్ధంగా మీటరు మంజూరు చేసిన తాండూర్ విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని పిర్యాదులో కోరారు.

## ఘట్‌కేసర్ సీఐ సైదులు సస్పెండ్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(అక్టోబర్, 05): హత్య కేసులో ఓ ప్రధాన నిందితుడిని తప్పించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఘట్‌కేసర్ సీఐ సైదులును శనివారం రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ యేడాది జూన్ 15న ఘట్‌కేసర్ మాజీ ఎంపిటిసి గడ్డం మహేష్ హత్యకు గురైన విషయం తెలిసిందే. హత్య కేసు దర్యాప్తులో భాగంగా సీఐ సైదులు నిందితులతో పాటు హత్యకు సహకరించిన 6 మందిని రిమాండ్‌కు తరలించారు. హత్య కేసులో ప్రధాన నిందితుడిని కేసు నుంచి తప్పించారని మృతుని బంధువులు సీపీకీ ఇటీవల ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా సీపీ సీఐ సైదులును సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో సీఐగా సైదులు ఆరు నెలలు విధులు నిర్వహించారు.

## ఘనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

● హాజరైన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 05)ః కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్. నారాయణ్ రెడ్డి జన్మదిన దిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే సోదరుడు ఆర్ బి ఓ ఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరైయ్యాడు. నారాయణ్ రెడ్డి ని గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించి శాలు వాతో సత్కరించారు. ఆయన వెంట తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, నాయకులు బొట్టు నర్సిములు, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ నారాయణ్ రెడ్డి, మధుసుధన్ రెడ్డి, ప్రకాశం, మహిపాల్ రెడ్డి ఎస్. శ్రీనివాస్ రెడ్డి,ఉప్పరి మల్లేశం,యాదప్ప, మైపూస్,తదితరులు ఉన్నారు.

## ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 5): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్‌లో గల గిరిజన గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీటీ మ్యాథ్స్-1, పీజీటీ బయో సైన్స్-1, పీజీటీ సోషల్-1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 19 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. 21న రాజేంద్రనగర్‌లోని మానస హిల్స్‌లో డెమో, ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు. ఆయా పోస్టులకు అభ్యర్థులు పీజీ, బీఎడ్ అర్హత కలిగి ఉండాలని తెలిపారు.



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్, 05): పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ వేడుకలను మున్సిపల్ చైర్‌పర్సన్ బోయపల్లి కొండల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, పిల్లలు పాల్గొని ఆడిపాడారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

● ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లిలో ఎర్రం యాదయ్య అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియ నిమిత్తం రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాల్ రెడ్డి, నర్సింలు, వడ్డే చిన్న వెంకటయ్య, మాల సత్తయ్య, గాదె మొగులయ్య, వెంకటయ్య, శ్రీను, బోరింగ్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మాత పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



కాంగ్రెస్ నాయకులను సన్మానిస్తున్న దళిత యువశక్తి యువజన సంఘం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః కుల్కచర్ల మండల కేంద్రంలో దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపంలో కాంగ్రెస్ పార్టీ పరిగి బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, గిరిజన నాయకుడు రవీందర్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీకి మైక్ సౌండ్ సిస్టం,బాక్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా దాతలు కర్రె భరత్ కుమార్, రవీందర్ నాయక్ లను దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు టి.వెంకటేశం, ఎన్.ఎల్లయ్య, జె.వెంకటయ్య, గ్రామ అధ్యక్షుడు కె. నర్సింహులు, డి.బాబు, ఎన్.మొగులయ్య, ఎన్.రాంచంద్రయ్య, కర్రె.వినోద్ కుమార్, కొమ్ము శ్రీనివాస్, జె.బాలకృష్ణ, ఎం.యాదయ్య, డి. శ్రీనివాస్, కె.జాని, డి.వెంకట్, రవి, బాలయ్య, కె. భాను, మహేష్, ఎన్. మురలీ, ఎన్.గణేష్, కె.గణేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ కార్డుల కోసం ఖమ్మం నాచారంలో 3వ రోజు కొనసాగిన సర్వే



సర్వే నిర్వహిస్తున్న అధికారులు.

దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05)ః పైలెట్ ప్రాజెక్టు క్రింద దోమ మండల పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామ పంచాయతీలో మొత్తం 148 ఇళ్ల ను ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పూర్తి చేశారు. ఈ కార్యక్రమలో ఎంపిడిఓ మహేష్ బాబు, తహసీల్దార్ పురుషోత్తం, ఎంపిఒ సోమలింగం, ఆర్ ఐ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు అలీం, జమిల్, వినోద్, జమీర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సీసీ ఆంజమ్మ, అంగన్ వాడి టీచర్ అనిత, ఆశ శోభ, విఓఏ అలివేలు, మాజీ సర్పంచ్ యాదయ్య, శాంత్ కుమార్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ప్రజా ప్రభుత్వ పాలనను అడ్డుకోవడమే బీఆర్ఎస్ లక్ష్యం
- ఎవరు ఎన్ని కుట్రలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరుస్తాం
- గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో మంత్రి సీతక్క
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు : ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- సాధ్యమైనంత త్వరగా కొహెడ మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తాం : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి









అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్–05) : రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలోని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవానికి మంత్రి సీతక్క, ఎమ్మెల్సీలు ఎగ్గె మల్లేశం, బుగ్గారపు దయానంద్ , ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి,కన్నెంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిదులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, డెరెక్టర్లచేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విధంగా రైతుల కోసం పని చేస్తుంటే ఓర్వలేక ప్రభుత్వం పై విష ప్రచారాలు చేస్తూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మీద సీఎం రేవంత్ రెడ్డి మీత దుష్పచారం చేస్తున్నారని విమర్శించారు. 10 ఏండ్లు అధికారంలో ఉండి రైతులకు ఒక లక్ష రూపాయలు కూడ రుణమాఫీ చేయని గత ప్రభుత్వం రుణమాఫీ పై ధర్నాల పేరుతో డ్రామాలు చేస్తున్నారని ఎద్దెవా చేశారు. పదేళలో ఏకకాలంలో ఒక్కసారైన రైతులకు రుణమాఫీ చేశారా అని ఆమె ప్రశ్నించారు. గడ్డి అన్నారం మార్కెట్ దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ అని అలాంటి మార్కెట్ అభివృద్ధిని గత ప్రభుత్వం గాలికి వదిలేసి నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళలకు ఉచితం బస్సు సౌకర్యం కలిస్తే వీటిపైన కూడ విషం చిమ్ముతున్నారన్నారు. 90 శాతం మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారన్నారు. ప్రస్తుత నూతన పాలక వర్గం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు : ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి**

ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధిలో ఎలాంటి కదలిక లేదు కానీ కాళేశ్వరం ఫిల్లర్లలో కదలిక వచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని ప్రభుత్వ శాఖల్లో అప్పులు తప్పా ఆదాయాలు కనిపించలేదన్నారు. గత ప్రభుత్వ అడ్డగోలు విధానాలతో రాష్ట్రంలో రూ. 7 లక్షల కోట్లు అప్పులు పెరిగాయన్నారు. కొహెడ పండ్ల మార్కెట్‌ను గాలికి వదిలేసి అక్కడ శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలు చేయకుండా తమ బందువుకు చెందిన బాటసింగారంలోని ప్రైవేటు భూమిలోకి మార్కెట్‌ను తరలించడంతో నెలకు రూ. 75 లక్షల అద్దెకు చెల్లించాల్సి వస్తుందన్నారు. నూతన పాలక వర్గానికి గొప్ప అవకాశం వచ్చిందని రైతులకు న్యాయం చేసే విధంగా పని చేయాలని ఆయన సూచించారు. అధునాతన హంగులతో సకల సౌకర్యాలతో కొహెడ పండ్ల మార్కెట్‌ఱు తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు.

**సాధ్యమైనంత త్వరగా కొహెడ మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తాం : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా కొహెడ మార్కెట్‌ను రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. కొహెడలో 172 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి అప్పటి రాజశేఖర్ రెడ్డి హయాంలోని ప్రభుత్వం పూనుకన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుండా ఆగం చేసిందని విమర్శించారు. రైతులు, ట్రేడర్సకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా కొహెడ పండ్ల మార్కెట్‌ను శాశ్వత ప్రాతిపదికన రూపొందింస్తామన్నారు. రేవంత్ పాలనలో రైతులకు, ప్రజలకు మంచి పథకాలు తీసుకువస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం కాంగ్రెస్ పార్టీ పై దుష్పచారం చేస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఛైర్మన్ మధుయాష్కీ గౌడ్, రోడ్డు డౌవలప్‌మెంట్ కార్పొరేటర్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఎమ్మెల్సీలు ఎగ్గె మల్లేశం, బుగ్గారపు దయానంద్, మానకొండూరు ఎమ్మెల్యే కన్నెంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీరాజు, కౌన్సిలర్లు చామ విజయశేఖర్ రెడ్డి, బుర్ర మహేందర్‌రెడ్డి, మూల మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

- మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ దండేట్కర్ రవి
- కార్మికులకు దసరా కానుకగా దుస్తుల పంపిణీ





మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05) : గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల కృషి మరువలేనిదని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ దండేట్కర్ రవి వారి సేవలను కొనియాడారు. మండలంలోని నోముల గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం దసరా కానుకగా నూతన దస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లవారుజాము నుండి డ్రైనేజీలను శుభ్రం చేస్తూ, వాడ, వాడలో చెత్త చెదారాన్ని సేకరించి ప్రజలు రోగాల బారిన పడకుండా సేవ చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు మరువలేనివని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పల్లాటి బాల్‌రాజ్, వల్లూరి ముత్యమయ్య, మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం, మాజీ వార్డు సభ్యులు సిద్దన్నగారి వెంకట్ రెడ్డి, చింతకింది వీరేష్, గ్రామస్థులు చింతకింది చక్రపాణి, పల్లాటి రాములు, యాదయ్య, జంగయ్య, దూసరి చెన్నయ్య గౌడ్, చింతపల్లి సురేందర్ రెడ్డి, దండేట్కర్ శివలాల్, మంగళారం శంకర్, పాశం వెంకటేష్ గౌడ్, బత్తుల రామకృష్ణ రెడ్డి, యంపల్ల తిరుమల్ రెడ్డి, గంట హనుమంతు, పొలమోని మహేష్, మంగళారం నాగరాజు, పల్లాటి వినయ్, కారోబార్ దూసరి భాస్కర్ గౌడ్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజహితానికి పాటుపడేవారికి దుర్గామాత అనుగ్రహం సిద్ధిస్తుంది

**– షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి**



నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): సమాజహితానికి పాటుపడేవారికి దుర్గామాత అనుగ్రహం తప్పక సిద్ధిస్తుందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. భక్తిభావాలు, దైవచింతనలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికభావాలు అలవర్చుకోవాలని ఆయన కోరారు. నందిగామ గాంధీ సెంటర్లో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపంలో సీనియర్ పాత్రికేయులు జి. రవికుమార్, రేఖా దంపతుల ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవకమిటి సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాత రవికుమార్‌తో కలిసి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగ నర్సింహులు, జిల్లా కాంగ్రెస్‌కమిటి ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రామ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, సీనియర్ పాత్రికేయులు, ఉత్సవకమిటి నాయకులు జాకీర్, ధార యాదయ్య, రవి కుమార్ గౌడ్, బోర్ర రమేష్ ఖన్నా, బి కృష్ణారెడ్డి, బి జంగయ్య గౌడ్,బి. నర్సింలు, తుమ్మల జగన్, ఎర్రగారి రమేష్, శ్రీకాంత్ గౌడ్, శివాజీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**★ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేఎల్ఆర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05):అతి ప్రాచీనమైనమామిడిపల్లి శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ బాలాజీ వెంకటేశ్వర్ స్వామి కల్యాణం కనుల పండువగా కొనసాగింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మ రెడ్డి. పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని వేద పండితుల మంత్ర చ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మరెడ్డి మాట్లాడుతూ.పచ్చని పంట పొలాల నడుమ కొలువు దిరిన ప్రాచీన ఆలయాన్ని నూతనంగా ఏర్పడిన కమిటీ, ఆలయ అభివృద్ధి చేయాలన్నారు.ఆలయంలో శనివారం ఉదయం బాలభోగము, హవనము, బలిహరణం అనంతరం ఉత్సవ మూర్తులను ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంతోచ్ఛరణల నడుమ స్వామి వారి కల్యాణాన్ని జరిపించారు. ఈ కల్యాణ మహోత్సవంలో మామిడిపల్లి, పహాడీషరీఫ్, జల్ పల్లి, శ్రీరామ కాలనీ, కాటేదాన్, శంషాబాద్, మైలార్ దేవ్ పల్లి తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. మధ్యాహ్నం స్వామివారి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు స్వామి వారిని మామిడిపల్లి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్థులు భక్తి శ్రద్ధల నడుమ హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నూతన కమిటీచైర్మన్ లాల్ శేఖర్ గౌడ్, డైరెక్టర్లు కళ్లెం నరేష్ గౌడ్, కుమ్మరి చెన్నయ్య, గుండాల శేఖర్ , గుర్జని రాధిక,, ఎలగపల్లి అనిత, ఆదిలా నరేందర్, మాజీ చైర్మన్ గోపాల్ యాదవ్,దాతలు దామోదర్ సచిన్ సోని, వాసుదేవారెడ్డి, స్థానిక నాయకులు ఎడ్ల రఘువీర్ రెడ్డి, ఎడ్ల వాసుదేవ రెడ్డి,లాల్ సతీష్ గౌడ్, ఆదిల్ల జంగయ్య,సూరెడ్డి శ్రీను రెడ్డి, నందీశ్వర్, గుర్జని గణేష్ గౌడ్, సురేష్ గౌడ్ ,భాస్కర్ రెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన హేమలత రాజుగౌడ్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోంబరు 05): తుక్కుగూడ మున్సి పాలిటీలోని 9వ వార్డులో శనివారం సీసీరోడ్డు పనులను ఛైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్‌గౌడ్, జపాల భవన సుధాకర్, రాజమోని రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# వికాస్ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- బతుకమ్మ ఆడి అలరించిన అధ్యాపక బృందం, విద్యార్థులు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపల్ శ్రీనివాస్.



వికాస్ కాలేజ్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు.



బతుకమ్మతో వికాస్ కాలేజ్ విద్యార్థులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 05)ః భగవంతుడినీ అందరూ పూలతో పూజిస్తే,పూలనే భగవంతుడిగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగని వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ అన్నారు.వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నాడు ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో ఆయన పాల్గొని ప్రసంగించారు.కళాశాల డైరెక్టర్ ఉమారాణి,కళాశాల పూర్వ విధ్యార్థి,తెలంగాణ ఉద్యమ గాయని భాగ్య,కళాశాల అధ్యాపకురాళ్లు వరలక్ష్మి,వనిత, కళాశాల విద్యార్థినుల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ మహిళలకు, కళాకారులకు స్ఫూర్తిని నింపి తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున రగిలించి రాష్ట్ర సాదనకు దోహదం చేసిందన్నారు.ఎంగిలు బతుకమ్మ తో ప్రారంభమై సద్దుల బతుకమ్మ తో ముగిసే తొమ్మిది రోజుల పండుగ తెలంగాణ మహిళలకు ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు.ఉద్యమం కారణంగా ఈ పండుగ ప్రపంచ వ్యాప్తంగా ఉండే తెలంగాణ ప్రజలు జరుపుకొనే గొప్ప పండుగగా ఖ్యాతి గడించిందన్నారు. కళాశాలలో ప్రతి సంవత్సరం ఈ పండుగను నిర్వహిస్తూ విద్యార్థినులకు తెలంగాణ సంస్కృతిని, ఉద్యమ నేపథ్యాన్ని తెలియ జేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్ రెడ్డి, రాంచందర్, శ్రీనివాస్, కృష్ణ,రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ ప్రజా సేవకుడు బైటింటి ఈశ్వర్ రెడ్డి

- ఈశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః నిస్వార్థ ప్రజా సేవకుడు బైటింటి ఈశ్వర్ రెడ్డిఅని మేడ్చల్ మాజీ శాసనసభ్యుడు మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తన రాజకీయ గురువు సుధీర్ రెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం నేరుగా అక్కడి నుండి బయలుదేరి 3వ డివిజన్ ఆయన కార్యాలయంలో పలు కాలనీ సంఘాల నేతలు,అభిమానులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సహచర కార్పొరేటర్లు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా పని చేస్తానని,డివిజన్ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటు పడుతానని తెలిపారు. నా వెన్నంటే ఉండి, సహకారం అందిం చిన కాలనీ వాసులకి, అభిమానులకి, కార్యకర్తలకి ఎల్లవేళలా ఋణపడి ఉంటా నని,నాజన్మ దినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, లక్ష్మి నర్సింహా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రంగారెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింధు డిగ్రీ కళాశాలలో ధూమ్-ధామ్‌గా జరిగిన బతుకమ్మ పండుగ

- కళాశాలలో నెలకొన్న పండగ వాతావరణం
- ముఖ్య అతిథిగా హాజరైన అర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సరళ శ్రీనివాస్ రెడ్డి



సింధు కళాశాల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సరాలదేవి

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః తాండూరు పట్టణంలోని సింధు డిగ్రీ కళాశాలలో శనివారం నాడు బతుకమ్మ పండుగ వేడుకలను ధూమ్ ధామ్‌గా నిర్వహించారు. ఎప్పటి మాదిరిగానే ఈసారి కూడా బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు,అధ్యప కేతరులు,విద్యార్థిని విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ వేడుకలు అంబరాన్ని అంటాయి.ఈ సందర్భంగా సరళ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సింధు డిగ్రీ కళాశాలలో బతుకమ్మ పండుగ వేడుకలను ఇంత అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమని ఆమె అన్నారు.కళాశాల యాజమాన్యం శ్రీమతి విజయదేవి రంగారావులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం వారికే బతుకమ్మ వేడుకల గొప్పతనం దక్కుతుందని ఆమె అన్నారు. కళాశాల ఫౌండర్ వి.రంగారావు, ప్రిన్సిపల్ శ్రీమతి విజయదేవి మాట్లాడుతూ మన తెలంగాణలో జరిగే గొప్ప పండుగ బతుకమ్మ అని వారు పేర్కొన్నారు. ఆడపిల్లల ఉనికిని బతికించుకోవడమే బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశ్యం అని వారు అన్నారు.ఆడపిల్ల అంటేనే ఒక శక్తిగా, ఒక లేనిదే జననం లేదని,అలాంటి మూర్తులను కాపాడడం మన బాధ్యతగా భావించాలని వారు పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాధిక సృజన, తదితరులు పాల్గొన్నారు.అనంతరం సరళ శ్రీనివాస్ రెడ్డిని కళాశాల యాజమాన్యం శ్రీమతి విజయదేవి రంగారావులు శాలువలతో ఘనంగా సన్మానించారు.




# అధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుంది

- ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకిరాంచౌహాన్
- దేవీ నవరాత్రులలో అమ్మవారికి పట్టు వస్త్రాలు జానకిరాంచౌహాన్



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జానకిరాంచౌహాన్ దంపతులు.

కుల్కచర్ల,మేజర్‌న్యూస్(అక్టోబర్04): దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకిరాంచౌహాన్ అన్నారు.కట్ట మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి అలంకరణకు పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానసిక ప్రశాంతత కోసం దైవభక్తిని అలవర్చుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపిన వ్యక్తి గడ్డం వెంకటస్వామి

– చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 05) : బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపిన వ్యక్తి గడ్డం వెంకటస్వామి(కాకా) అని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో గడ్డం వెంకట్‌స్వామి 95వ జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అనేక కార్మిక ఉద్యమాలలో ఆయన ప్రత్యక్షంగా పోరాటం చేశారు అని అన్నారు. దేశంలోనే అత్యున్నత స్ధానంలో సేవలు అందించిన వెంకటస్వామిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్దాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, మేనేజర్ అంజన్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ వాణి, పాచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు అబ్బవతిని నర్సింహా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐ.టి.ఐలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

- ఐటీఐ ప్రిన్సిపాల్ శంకరయ్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. ఆల్వాల్‌లో 2024 - 25 విద్య సంవత్సరానికి సంబందించి 1. మాన్యూఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్టిసన్ యూసింగ్ అడ్వాన్స్ టూల్స్, బేసిక్ డేసిగ్నేర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్ (మెకానికల్), 5. అడ్వాన్స్ సీ.ఎన్.సీ మ్యాచింగ్ టెక్నీషియన్ 6. మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో ప్రవేశానికి పదోవ తరగతి ఉతీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు iti.telangana.gov.in వెబ్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆ కాలేజీ ప్రిన్సిపాల్ పి.శంకరయ్య సూచించారు. అలాగే, ఆరవ విడుత దరఖాస్తుల స్వీకరన గడువు ఈ నెల 5 నుంచి 9, ఉదయం 11 గంటల వరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోటానికి అవకాశం ఉందన్నారు. సీట్ల భర్తీకి ఈ నెల 5 నుంచి 9 వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్‌తో హాజరైన వెంటనే జాయిన్ కూడా కావచ్చన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్లు: 9849188346, 8185846115లకు సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# రైతులనే కాదూ సబ్బండ వర్గాలను మోసం చేస్తున్న చిట్టి నాయుడు

కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05) : గ్యాంటీల గారడీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలనే కాదు దేవుళ్లను కూడా మోసం చేస్తుందని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం కందుకూరు డివిజన్ కేంద్రంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుజయేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు ధర్నాకు మాజీ హోంమంత్రి మహమద్ అలీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఇచ్చిన పంట ఋణం మాఫీ చేసిన వారు కూడా వెంటనే బ్యాంక్‌కు వెళ్లి ఋణం తెచ్చుకోండి అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 సోనియాగాంధీ పుట్టిన రోజున మొదటి సంతకంతో మాఫీ అయిపోతుందని తెలిపిన రేవంత్ నేటీకి 10 నెలల గడుస్తున్నా ఊసే లేదని విమర్శించారు. సచివాలయంలో లంకె బిందెలు ఉన్నాయని అన్నాడని, లంకెబిందెల కోసం దొంగలే కదా తిరిగేది అన్నారు. తెలంగాణలో ఏడ దేవుడు కనిపిస్తే ఆదేవుని మీద ఒట్టు వేసి, ఋణ మాఫీ చేస్తా, రైతు భరోసా ఇస్తాని తెలిపాడే తప్ప అది నేటి కాలేద న్నారు. తుక్కుగూడ సభలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో కౌలు రైతులను 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పించి మోసం చేశారన్నారు. రైతు భరోసా 15 వేలు, బోనస్ 500 ఇస్తానని చెప్పారని, రైతు బంధు లేదు, రైతు భరోసా ఊసే లేదని కేటీఆర్ అన్నారు. ఋణ మాఫీ ముందు 48 వేల కోట్లు అన్నాడు,కేబినెట్‌లో 31 వేల కోట్లు అని, బడ్జెట్‌లో 25 వేల కోట్లు మాత్రమే పెట్టిండు, అటు తర్వాత 18 వేల కోట్లు అన్నారు. ఉప ముఖ్యమంత్రి మాత్రం ఏడు వేల ఐదువందల కోట్లు ఋణ మాఫీ చేశామన్నారు, ఎక్కడ 48 వేల కోట్లు, ఎక్కడి 7500 వేల కోట్లు అని అడిగారు. చారాణ ఋణమాఫీకి, మొత్తం ఋణ మాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని హెద్దేవా చేశారు.

★మూసి బ్యూటికేషన్ కాదు లూటికేషన్ మాత్రమే

: మూసి నది ప్రక్షాలనతో బ్యూటికేషన్ కాదు లూటికేషన్ కోసం మాత్రమే అని 1.5 లక్షల కోట్లతో మూసి ప్రక్షాళనకు సిద్ధం అవుతున్నారని, 25 నుంచి 30 వేల కోట్లు కమీషన్లు తీసుకోవాలని డిల్లీ కప్పం కట్టడానేకి అని, ప్రజలకు పథకాలు ఇస్తే కమీషన్లు రావనే ఉద్దేశ్యంతో మూసి ప్రక్షాళన ముందుకు వేసుకున్నాడని అన్నారు. చిటి నాయుడు కూల కొట్టడమే తప్ప కట్టడోడుకాదన్నారు.పేదలను దోచి పెద్దలకు కమీషన్లు పంపి సీఎం కుర్చీ కాపాడుకుంటున్నాడని విమర్శించారు. సిగ్గు,శరం, మానం ఉన్నోడికి మనం మర్యాద ఇవ్వాలే కాని ఈ ముఖ్యమంత్రి అలాంటివి ఏమి లేవని, ముఖ్యమంత్రి ఏ భాషలో చెబితే అర్ధమవుతుందో ప్రజలు అదే భాషతో సమాధానం చెపుతున్నారన్నారు.



★అధికార ంలోకి వస్తే ఫార్మా భూములు ఇస్తామని నాయకులు ఎక్కడ

: అధికారంలోకి వస్తే ఫార్మా భూములు రైతులకు తిరిగి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ చెప్పిన, మీలో ఎవరికైనా వచ్చాయా అని అడిగారు. ఫార్మాసిటీకి బదులు ఫ్యూచర్ సీటి ఏర్పాటు చేస్తామని చెప్పడం కోర్టు మొట్టికాయలు జరుగుతుందన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం రాష్ట్రమే చేస్తుందటి, కాంట్రాక్టుల పేరుతో భారీగా డబ్బులు దోచుకునే ప్రయత్నంలో భాగమే అని తెలిపారు. ఒక రియల్ వ్యాపారిలా చేస్తున్నాడే తప్ప ముఖ్యమంత్రిలా చేయడం లేదన్నారు.కేసీఆర్ పాక్సాన్ కంపెనీ తెస్తే సీఎం రేవంత్‌రెడ్డి దానిని సందర్శించాడాని వెళ్ళి లైట్లు వస్తున్నాయా, సున్నం వేసారా చూడడానికి వెళ్ళడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో మహిళలను గౌరవించడం కాంగ్రెస్ పార్టీ నాయకులు నేర్చుకోవాలని సూచించారు.

★ సబితారెడ్డి మాట్లాడుతూ... ఋణమాఫీ చేస్తానని దేవుళ్ళపై ఒట్టు వేసిన రేవంత్‌రెడ్డి ఆగస్టు 15 ఇంకా రాలేదా అని ప్రశ్నించారు. మైక్ తీసుకుంటే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను తిట్టడమే పనిపెట్టుకున్నాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చి హామీలు అమలు చేసే వరకు విడిచేది లేదన్నారు. పాక్సాన్ కంపెనీ తెచ్చింది కేసీఆర్, లక్ష ఉద్యోగాలు ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. నాకు ముగ్గరు కొడుకలతో పాటు ఒక కూతురు ఉంది వారికి నాలుగు ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయని అన్నారు కదా అవి ఎక్కడ ఉన్నాయో కూల్చవచ్చని అన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మెల్సీలు సురభివాణి,నవీన్‌రెడ్డి, శంభీపూర్ రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, ఆనంద్, నరేందర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, సురసాని సురేందర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, చంద్రశేఖర్, పాండు యాదవ్, నియోజకవర్గం నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంషాబాద్ నూతన పురపాలక సంఘం కార్యాలయం ప్రారంభం

శంషాబాద్, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 05) : మహిళా సాధికారిక కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఐటీ పరిశ్రమల శాఖ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శంషాబాద్ పురపాలక పరిధిలో శనివారం 6 కోట్ల నిధులతో నిర్మించిన పురపాలక సంఘం కార్యాలయ నూతన భవనాన్ని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ పురపాలక చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శంషాబాద్ అనగానే అంతర్జాతీయంగా పేరు పొందిందని అంతర్జాతీయ విమానాశ్రయంతో ఎంతో పేరు పొందుతుందని ఇక్కడ పరిస్థితులు కూడా పరిసరాలు కూడా అంతర్జాతీయంగా పేరు గడించాలి అని అన్నారు. రాష్ట్రం లో అక్క చెల్లెళ్లకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలి అన్నారు. ఈ ప్రాంతంలో ఇంకా మిగిలిపోయిన పనులు వెంటనే పూర్తి చేయాలని రోడ్లకు సంబంధించి బైపాస్ రోడ్డు ప్రణాళిక బద్ధమైన కార్యచరణ తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. మిగిలిపోయిన పనులు కూడా నాలుగైదు సంవత్సరాలలో తప్పకుండా చేపడతామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనుభవం కలిగిన సీనియర్ నాయకులని ఆయన చాలా సందర్భాల్లో నీదుల గురించి పట్టు వీడని వ్యక్తి అని ఆయన పని జరిగే వరకూ మా వెంట పెడతారని ఆయన ఆ నియోజకవర్గ మీద ఎంతో పట్టున్న వ్యక్తి అని ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం ఆలోచించే వ్యక్తి అని మంత్రి అన్నారు. గతంలో కూడా శంషాబాద్ కు సంబంధించిన మాజీ సర్పంచ్ సిద్దేశ్వర్ కూడా పలు సందర్భాల్లో కలిసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి నిధుల గురించి ఎన్నో సందర్భాల్లో నన్ను అడగడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. అయితే జీవో ట్రిబుల్ వన్ లాంటీకొన్ని విషయాలు కేంద్ర పరిధి లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరఫున మేము చేయాల్సిన పని తప్పకుండా చేద్దామని ఆయన అన్నారు.. పేద ప్రజానీకానికి మెరుగైన జీవన శైలి అందిస్తామని, చదువుకున్న పిల్లలకు రాబోయే కాలంలో స్కిల్ యూనివర్సిటీ ద్వారా వారి నైపుణ్యాన్ని బట్టి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. మహిళలకు మెప్మాతోపాటు ఇతర గ్రూప్ లకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు ఏర్పాటు చేయుటకు వారికి స్థలం కూడా ప్రభుత్వమే కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న వారికి ప్రత్యామ్నాయంగా ఇండ్లు ఇప్పించడంతో పాటు వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, మూసీ ప్రక్షాళనకు అందరూ కృషి చేయాలని, ఈ మూసీ నదిలో స్వచ్ఛమైన నీరు ప్రవహించే విధంగా, మూసీ ఇరువైపులా సుందరికరణంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. 11 నెలల్లో మున్సిపల్ కార్యాలయ నూతన భవనం నిర్మించిన కార్యాలయ భవనమును తానే ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలందరూ సహకరించాలన్నారు. గతంలో మిగిలిన పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రజల సహకరిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పేదలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఇప్పుడు ఒక మంచి ప్రభుత్వం ఉంది కాబట్టి ప్రజలందరూ సహకరించి అభివృద్ధి పథంలో ముందుకు అడుగువేయాలని తెలిపారు. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ నిధుల తోటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని మరిన్ని నిధులు కేటాయిస్తే మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేసుకోవడానికి వీలవుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని శంషాబాద్ లో డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల ప్రభుత్వ ఆసుపత్రులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గతంలో కూడా బహదూర్ గూడ కొత్వాల్ గూడ రైతులకు పట్టాల విషయంలో హామీలు ఇవ్వడం జరిగిందని కానీ ఇంతవరకు ఆ ప్రక్రియ జరగలేదని ఇప్పటికైనా మంత్రి దృష్టి సారిస్తారని ఆశిస్తున్నానని ఆయన అన్నారు . పురపాలక చైర్ పర్సన్ సుష్మ మహేందర్ డ్డి మాట్లాడుతూ శంషాబాద్లో చాలావరకు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కొన్నిచోట్ల సిసి రహదారులు అసంపూర్తి పనులు ఉన్నాయని వాటికోసం నిధులు కేటాయిస్తే ఆ సమస్య కూడా పూర్తవుతుందని తెలిపారు. వైస్ చైర్ పర్సన్ బండి గోపాల్ సంజయ్ యాదవ్ మాట్లాడుతూ సార్ గతంలో చాలావరకు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కొన్నిచోట్ల నిధులు లేక కొన్ని పనులు అసంపూర్తిగా మిగిలిపోయానని అవి కూడా కేటాయిస్తే అవి పూర్తి అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతుండగా బహదూర్ గూడకు సంబంధించిన రైతులు పట్టాల కోసం వినతిపత్రం అందజేశారు. డాక్టర్ ప్రేమ్ రాజ్ తదితరులు మంత్రి ఎంపీ ని ఘనంగా సన్మానించారు, టీయూఎఫ్ఐసి ఛైర్మన్ చల్లా నర్సిమహా రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక, ఆర్డీఓ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



కేశంపేట్, మేజర్ న్యూస్, (అక్టోబర్5): మండల పరిధిలోని మంగళ గూడ గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు రొల్లు రఘురాం గౌడ్, మాట్లాడుతూ... గ్రామాలలో యువత, కొత్తగా ఓటు హక్కు వచ్చిన విద్యార్థులు సభ్యత్వ కార్యక్రమాన్ని ఎంతో ఆదరిస్తున్నారని అన్నారు. మహిళలు భారతీయ జనతా పార్టీని ఎంతో ఆదరిస్తూ సభ్యత్వ కార్యక్రమాలు ఫోన్ ద్వారా సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. రాబోయే కాలంలో దేశంలో బిజెపి రాష్ట్రంలో బిజెపి ప్రజలకు మంచి ఆరోగ్యం ఉద్యోగం ఉపాధి దేశ రక్షణ రాష్ట్రలు అభివృద్ధి ప్రజలందరికీ న్యాయమైన పరిపాలన అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదు కో కన్వినర్ కరెడ్ల నరేందర్ రెడ్డి, సహ ఇంచార్జి కొట్టం అశోక్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, పల్లపు ఆంజనేయులు, %దీజీవీ% మండల కార్యదర్శి కొట్టం విజయ్ కుమార్ రెడ్డి, కొట్టం జైపాల్ రెడ్డి,ఎల్. పవన్ కళ్యాణ్, మొగుళ్ళ చెన్నయ్య,బట్టు వంశీ, బట్టు శేఖర్,శివ కాశి,తదితరులు పాల్గొన్నారు.

# గడప గడప బిజెపి సభ్యత్వం నమోదు



కేశంపేట్ మేజర్ న్యూస్, (అక్టోబర్ 5) : భారతీయ జనతా పార్టీని ప్రజలు యువత ఎంతో ఆచరిస్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు రఘురాం గౌడ్ అన్నారు. మండల కేంద్రం లో గ్రామాలలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు రొల్లు రఘురాం గౌడ్,మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ మోటే శ్రీనివాస్ మాట్లాడుతూ.. గడప గడప బిజెపి సభ్యత్వ కార్యక్రమం లో ప్రజలు యువకులు ఎంతో ఆదరిస్తూ సభ్యత్వ కార్యక్రమం చేసుకుంటున్నారని అన్నారు. సభ్యత్వం కార్యక్రమంలో కో కన్వినర్ కరెడ్ల నరేందర్ రెడ్డి , బైరమోని మల్లేష్,%దీజీవీ% మండల కోశాధి కారి రాఘవేంద్ర చారి,సహా ఇంచార్జి దాసరి యాదయ్య, బూత్ అధ్యక్షులు మల్తుంకర్ కృష్ణా,%దీజీనవీ% మండల ప్రధాన కార్యదర్శి స్వామయ్య, రామచందర్, లిక్కి రామస్వామి, పద్మయ్య, కమ్మరి మాధవ చారి, శేఖర్,శివ,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి దుస్తులు పంపిణీ





మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 05)ః మణికొండ మున్సిపల్‌లోని విజయ దశమి పండుగను సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని సిబ్బంది కార్మికులకు శ్రీ కస్తూరి సత్తయ్య మరియు నర్సమ్మ పౌండేషన్ ద్వారా కస్తూరి నరేందర్ ఆద్వర్యంలో 500 మందికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ పేదవారికి సాయం చేయడంలో ఎంతో సంతోషం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, వైస్ చైర్మన్ కె. నరేందర్‌రెడ్డి, కస్తూరి బాలరాజ్, కస్తూరి రాములు, కస్తూరి యాదయ్య, కస్తూరి సహదేవ్, కస్తూరి అంజయ్య, కుటుంబ సభ్యులతో పాటు కౌన్సిలర్లు పురుషోత్తం, వందన, లావణ్య, మీనా, జ్యోతి, కో అప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మెరుగు జితేందర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కస్తూరి సతీష్, సినియర్ కాంగ్రెస్ నాయకులు నరేష్, ముత్యాలు, రవికాంత్, రాజు, నరేందర్, కిరణ్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నెంబరు ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

- వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- కొడంగల్ సర్కిల్ సీఐ శ్రీధర్‌రెడ్డి



చిట్లపల్లి టోల్ గేటు దగ్గర వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 5): నెంబరు ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని కొడంగల్ సర్కిల్ సీఐ శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం సీఐ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండలాల ఎస్సైలు జీవీ.సత్యనారాయణ, అబ్దుల్ రవూఫ్, రవిగౌడ్, పోలీసు సిబ్బందితో కలిసి కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, మండల పరిధిలోని చిట్లపల్లి టోల్ గేటు దగ్గర వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో నెంబరు ప్లేటు లేని 40 వాహనాలకు జరిమానాలు విధించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీధర్‌రెడ్డి


కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సీఐ శ్రీధర్‌రెడ్డి, పోలీసులు

మాట్లాడుతూ వాహనాలకు నెంబరు ప్లేటు లేకుండా రోడ్లపై నడిపితే ఎవరిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నెంబరు ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నెంబరు ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల రైడింగ్, సౌండ్ పోల్యూషన్ లాంటివి చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వాహనాలకు నెంబరు ప్లేట్లు, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కల్పించారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

# సేఫ్టీ కిట్లతో కల్లు గీతా కార్మికుల్లో ఆనందం

- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి
- కల్లు గీతా కార్మికులకు సేఫ్టీ కిట్లు అందజేత


సేఫ్టీ కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః కల్లుగీతా కార్మికులకు తాటి చెట్ల పైనుండి జారి పడకుండా సేఫ్టీ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కళ్ళు గీత కార్మికులకు వారి సంక్షేమ నిమిత్తం కాటమయ్య రక్షణ కవచాలను బోయినపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్లారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజక వర్గానికి 14 మందికి, మల్కాజ్గిరి నియోజక వర్గానికి 13 మందికి సేఫ్టీ కిట్లను కల్లు గీతా కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... అనేకమంది కల్లు గీత కార్మికులు చెట్ల పైనుండి జారిపడి మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సేఫ్టీ కిట్లతో మరణాలు సంభవించకుండా ఉంటాయని అన్నారు. ఇలాంటి కిట్లు తన చేతుల మీదుగా అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కిట్లను కళ్ళు గీత కార్మికులు ధరించి ప్రమాదాలకు గురి కాకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి కేశురాం, డిప్యూటీ జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారులు రాజేశ్వర్, ముజేహిద్, హెచ్ డబ్ల్యూఓ లు శ్రీనివాస్, కమల్ రాజ్, బీసీ వెల్ఫేర్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వేతనం చెల్లించకుండా వేధిస్తున్న ఏపీఎం



బషీరాబాద్,మేజర్‌న్యూస్(అక్టోబర్05)ః
బషీరాబాద్ మండల కేంద్రంలో మండల మహిళ సమైక్య నైబర్ హుడ్ సెంటర్ ఆయాగా నర్మద గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. మర్పల్లికి చెందిన నర్మద బషీరాబాద్‌లో నివాసం ఉంటూ అక్కడ ఆయాగా పనిచేస్తూ వచ్చిన వేతనం డబ్బులతో తన కుటుంబాన్ని పోషించుకుం టున్నారు.

గత నాలుగు నెలలుగా వేతనం నాకు రావాల్సి ఉండగా వేతనం వచ్చినప్పటికీ ఇంకా రాలేదని ఏపీఎం పద్మారావు బెదిరిస్తున్నాడని, నువ్వు అసలు పనే చేయలేదు,నీకు జీతం ఎలా ఇచ్చేదని, ఎక్కువగా మాట్లాడితే నైబర్ హుడ్ సెంటర్లో వస్తువులు పోయినవని నీ మీద కేసు పెడతానని బెదిరిస్తున్నట్లు బాధిత ఆయా నర్మద మీడియాకు తెలిపారు. అసలు నైబర్ హుడ్ సెంటర్‌లో ఎలాంటి వస్తువులు పోలేదని,నైబర్ హుడ్‌సెంటర్‌కు వచ్చిన గుడ్లు, బిస్కెట్లు,పాల డబ్బులను తానే వాడుకుంటున్నాడ ని,నాకు రావాల్సిన నాలుగు నెలల జీతం డబ్బులు కూడా తానే తీసుకున్నారని, ఇకనైనా నా నాలుగు నెలల జీతాన్ని ఇస్తే సరే,లేదంటే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆయా నర్మద తెలిపారు.నర్మద మా దగ్గర పనిచేయడం లేదుఃఏపిఎం పద్మారావుఇదే విషయమై ఏపిఎం పద్మారావును వివరణ కోరగా ఆయా నర్మద మా దగ్గర పనిచేయడం లేదు.ఆమెకు జీతం ఏలా ఇస్తామని తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు

- అన్నపూర్ణదేవిగా దర్శనం



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః
మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి.
దీనిలో భాగంగా మండలం లోని చెల్లపూర్ గ్రామంలో మూడవా రోజు అన్నపూర్ణదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మూడవరోజు వద్ది శన్ బసప్ప దంపతులు కోమటి నర్సింలు దంపతులు కుటుంబ సభ్యులతో పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో మొట్టమొదటిసారిగా అమ్మవారు ఏర్పాటు చేయడంతో గ్రామం మొత్తం బతుకమ్మలతో ఆటపాటలతో మహిళలు అమ్మవారిని దర్శనం చేసుకుంటున్నారు అని అన్నారు. అమ్మవారు ఏర్పాటుతో గ్రామం మొత్తం కళకళలాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శరణయ్య. మాజీ రైతు సమన్వయ జిల్లా మెంబర్ మల్లేశం, మాజీ జడ్పిటిసి పకిరప్ప, పటేల్ లింగప్ప, యు నర్సింలు, యు. దేవేందర్, కే నరేష్, కోమటి నవీన్, దేవప్ప దుర్గ మాత కమిటీ సభ్యులు శ్యామ్ సుందర్ సూర్య రిపోటర్.ఎం. రాఘవేందర్, సుంకరి శ్రీనివాస్, ఆర్ మహేష్, పవన్ కుమార్, కోలుముల రాజు, సి. కుర్మప్ప.కోస్గి రమేష్, అల్లపురం ఆంజనేయులు, గొల్ల మల్లేష్, కోస్గి మణి, గుండిమల్ల పకిరప్ప వద్ది శివరాజ్, వద్ది సంగమేశ్వర్, వీరభద్రు.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మన్నికకు మలబార్ గోల్డ్ పెట్టింది పేరు

- మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ప్రారంభించిన మేయర్ అమర్ సింగ్


షోరూమ్‌ను ప్రారంబిస్తున్న దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః మన్నికకు నాణ్యతకు మలబార్ గోల్డ్ పెట్టింది పేరని పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్ అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ పరిధిలోని వరంగల్ ప్రదాన రహదారి13వ డివిజన్లో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా మేయర్ అమర్ సింగ్,డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్లు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిదిలుగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్. మాజి ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ బి బ్లాక్ అద్యక్షుడు మేముల మహేష్ గౌడ్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవిస్థానిక కార్పోరేటర్ టి. ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి, కార్పోరేటర్లు,కోఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు మలబార్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం సిద్దిస్తుంది

- పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్



మేడిపల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః
క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం సొంత మవుతుందని పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ యువ నాయకుడు చిలుముల అజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని 3వ డివిజన్లో నిర్వహిస్తున్న బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ను శనివారం పార్టీ మేడ్చల్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డిలతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఉరుకులు, పరుగుల యాంత్రిక జీవనంలో క్రీడలు నిశ్చల జీవనానికి ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. సమాజంలో అనేక మం ది అసాధారణ జీవన శైలితో ఊబకాయం, అధిక బరువు సమస్యలతో పాటు మానసికంగా ఒత్తిడిలతో సహజీవనం చేస్తున్నారని వాటిని దూరం చేసేందుకు క్రీడలు చక్కగా ఉపకరిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కో–ఆప్షన్ సభ్యుడు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, పలువురు కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



# తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్‌పై వేసిన బదిలీ వేటు రద్దు...?

● మూడు రోజుల క్రితం వేటుకు గురైన సీఐ
● వేటు రద్దు చేసి మళ్ళీ పోస్టింగ్ ఇస్తున్నట్లు సమాచారం



తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)፡ వికారాబాద్ జిల్లా తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్ బదిలీ వేటును రద్దు చేసినట్లు అత్యంత విశ్వాసనియ వర్గాల ద్వారా సమాచారం వచ్చింది మూడు రోజుల క్రితం సీఐ సంతోష్ కుమార్‌ను హైదరాబాద్‌లోని ఐజీ కార్యాలయంకు అటాచడ్ చేస్తూ మల్టీ జోన్ 2 ఐజిపి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఐజి ఏకంగా మల్టీ జోన్‌లోని తొమ్మిది జిల్లాల్లో ముగ్గురు సీఐలు పదమూడు మంది ఎస్.ఐలపై వేటు వేశారు.ఇందులో ముఖ్యంగా తాండూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న తాండూరు టౌన్, తాండూరు రూరల్ సీఐలు సంతోష్ కుమార్,అశోక్ గౌడ్‌లను ఐజి ఆఫీస్‌కు అటాచడ్ చేసి పెద్దేముల్, యాలాల, ఎస్.ఐలు గిరి, శంకర్ దాదాను ఎస్పి ఆఫీస్‌కు అటాచ్‌డ్ చేశారు. దింతో మల్టీ జోన్ పరిధి తోపాటు తాండూరు ప్రాంతంలో తీవ్ర దుమారం రేగింది. అంతేగాక పోలీస్ శాఖలో కలిగిన కలకలం మరచిపోక ముందే తాజాగా నిన్న శనివారం నాడు ఘట్కేసార్ ప్రాంతంలో ఇద్దరు పోలీస్ అధికారులపై వేటు పడింది.ఇంత జరిగి ఏమీ మాయ జరిగిందో కానీ తాజాగా తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్ బదిలీ వేటును శనివారం నాడు రద్దు చేయడానికి నిర్ణయం చేసుకున్నట్లు తెలుస్తుంది. వేటుకు ఉత్తర్వులు ఇచ్చిన అధికారే మళ్ళీ ఆ ఉత్తర్వులను రద్దు చేసి మళ్ళీ పోస్టింగ్ ఇవ్వవల్సి ఉంటుంది ఇప్పుడు అదే జరుగుతున్నట్లు సమాచారం...? ఈ మాయలోకంలో ఎప్పుడు ఏమీ జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొని ఉంటుంది అని పలువురు చర్చించుకుంటున్నారు.

# మానవసేవే.. మాధవ సేవ : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




పది రూపాయల భోజనాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు05) ፡ నేటి సమాజంలో తోటి మానవులను సేవిస్తే ఆ భగవంతుడిని సేవించినట్లేనని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని విజయనగర్ కాలనీలో ఉపాధ్యాయ సేవా వారధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నపూర్ణాలయం వారి ద్వితీయ వార్షికోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.10 కే పేదలకు భోజనాన్ని అందజేయడం గొప్పవిషయమన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడమే కాకుండా పేదలకు తమవంతుగా సహాయం చేయాలన్న తపన ఎంతో గొప్పదన్నారు. సమయానికి భోజనం లేక అల్లాడుతున్న వారి కోసం తక్కువ ధరకే భోజనాన్ని అందిస్తున్నారన్నారు. అన్నదాన కార్యక్రమాలు అంటే తనకు ఎంతో ఇష్టమని, ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లవేళలా పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ ఆలయంలో పనిచేస్తున్న వంట మనుషులైన చందన, మేఘనలకు పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఉపాధ్యాయ వారధి సంస్థ ద్వారా పేదవారికి భోజనం అందించేందుకు ఏడాదికి లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు బుచ్చయ్య, ఆశంబాబు, క్రాంతి కుమార్, తిరుపతయ్య, రమేష్, వెంకటయ్య, పాతూరి బ్రహ్మయ్య, నందిగామ సురేష్, మాజీ జడ్పీటీసీ సభ్యులు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, అగ్గనూరు విశ్వం, కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, సర్వర్‌పాష, అందె మోహన్, దంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌లు పేదలకు ఎంతో ఉపశమనం

● ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05) : సీఎం రిలీఫ్ ఫండ్‌లు కష్టాల్లో ఉన్న సామాన్యుడికి ఎంతో ఉపశమనాన్ని అందిస్తాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి, సామాన్య ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే వారిని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవడం జరుగుతుందని వివరించారు. నియోజకవర్గం పరిధిలోని లబ్ధిదారుడు రవీందర్‌కు రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలు ఆరోగ్య సమస్యలతో సతమతం అయిన క్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ తో ఉపశమనం కలుగుతుందని వివరించారు. ఈ మేరకు నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామన్నారు. ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా సత్వరమే తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందని వివరించారు. నియోజకవర్గం పరిదిలో ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామని వివరించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా క్షేత్ర స్థాయిలో నాయకులు అందుబాటులో ఉంటారని అన్నారు. వారికి సమస్యలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేష్, ఎంపీటీసీ వెంకటేష్, బ్యాగరి విష్ణువర్ధన్, బక్కని సాయి కుమార్, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ అభివృద్ధి పనుల పురోగతిపై సీఎం ఓఎస్‌డీ సమీక్షా



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 5): సీఎం ఓఎస్‌డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) మాణిక్ రాజ్ కన్నన్ కొడంగల్ నియోజకవర్గానికి మంజూరైన అభివృద్ధి పనులపై సమీక్షించారు. వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్‌లు ప్రతీక్‌జైన్, సిక్తా పట్నాయక్, కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డితో కలిసి శనివారం కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి శివారులో మెడికల్, పశువైద్య కళాశాలలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కడా కార్యాలయంలో అధికారులతో నియోజకవర్గ పరిధిలో అభి వృద్ధి పనులపై సమీక్షించారు. నియోజకవర్గానికి మంజూరైన అభి వృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అధికారులు నిర్లక్ష్యం వహిం చకుండా పనులను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కొడం గల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పి కార్యాలయంలో ఘనంగా గడ్డం వెంకటస్వామి( కాకా)జయంతి వేడుకలు



కాకా పోటోకు నివాళులరిస్తున్న దృశ్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 05):దివంగత కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్ఐ డేవిడ్, డీపీవో సిబ్బందితో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ...., ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా ప్రజలకు ఆదర్శ పాలన అందించి గడ్డం వెంకటస్వామి ప్రజలలో చెరగని ముద్ర వేశారన్నారు. ఆయన సంకల్పం, పట్టుదల, ప్రజల పట్ల ఆయనకున్న అనురాగం అందరికీ ఆదర్శప్రాయమని, నేటి తరాలకు ఆయన జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి సెక్షన్ సూపరింటెండెంట్ మోహనప్ప, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడి పని చేస్తే గుర్తింపు

● రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి



సభ్యత్వం అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): పార్టీ కోసం పనిచేసే వారికి బీజేపీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండల బీజేపీ అధ్యక్షులు అనేగౌని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని గుమ్మడవెల్లి, బేగంపేట్, రాచులూర్, ఆకులమైలారం గ్రామాలలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సింహారెడ్డి మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో 50 మంది సభ్యత్వం తీసుకునే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. రాష్ట్ర నాయకులు 1000 మంది పైగా జిల్లా నాయకులు 5 వందల మందిని, మండల నాయకులు 100 మందిని సభ్యత్వం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు లక్ష్యంతో పని చేస్తే నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయవచ్చని నర్సింహారెడ్డి తెలిపారు. కార్యక్రమం లో గుమ్మడవెళ్ళి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్, బీజేపీ సీనియర్ నాయకులు అచ్చన సేరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణా ప్రాంత ప్రజలు హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

● బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.సధానంద రెడ్డి
● మదనపల్లి గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించిన "గ్లోబల్ ఫస్ట్ రెస్పాండర్" సంస్థ



వైద్య శిభిరంలో పాల్గొన్న "గ్లోబల్ ఫస్ట్ రెస్పాండర్"సంస్థ సభ్యులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 05)፡ గ్రామీణా ప్రాంత ప్రజలు హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.సధానంద రెడ్డి తెలిపారు.అమెరికా నుండి వచ్చిన సత్యసాయి భక్తులు "గ్లోబల్ ఫస్ట్ రెస్పాండర్" అనే సంస్థ ద్వారా వికారాబాద్ మండలం మదన్ పల్లి గ్రామంలో హెల్త్ క్యాంప్‌ను శనివారం నిర్వహించారు. సుమారుగా 200 మందికి వైద్య పరీక్ష లు నిర్వహించి, వారికి తగిన మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వచ్చంధ సంస్థలు ప్రజలకు సేవ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉజ్వల్ మరియు య జ్ఞ పౌండేషన్ విద్యార్థులు,వికారాబాద్ 24 వ వార్డు కౌన్సిలర్ టి.శ్రీదేవి, గ్రామ పెద్దలు రాజ్ శేఖర్ రెడ్డి, రాము రెడ్డి, వెంకట్ రెడ్డి, రాములు, మాధవ రెడ్డి,సోమి రెడ్డి, గ్రామ సెక్రటరీ రమేష్, సంగన్న, ఈ.రాములు, రామచంద్ర పాల్గొన్నారు.



గ్రామంలో వైద్యం చేస్తున్న దృశ్యం.

# ఎవరి ప్రభుత్వంలో ఎంత మాఫీ అయిందో లెక్కలు తీద్దాం

★కందుకూరులో బీఆర్ఎస్ రైతు ధర్నా చేయడం సిగ్గు చేటు ★మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 05): బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఎంత ఋణమాఫీ అయిందో, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంత ఋణ మాఫీ అయిందో లెక్కలు తేలుద్దామని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ కందుకూరులో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ చేసి వ్యాఖ్యలకు నరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశంలో జంగారెడ్డి, దేపలు మాట్లాడుతూ... ప్రజల ఓట్లతో గెలిచి ఆనాడు 2018 ఎన్నికల హమీలో ఇచ్చి మళ్లీ 2023 ఎన్నికలకు ముందులో మాఫీ చెయ్యడం అది కూడా కొద్ది మంది 50 శాతం రైతులకు మాత్రమే మాఫీ చేసి ఇప్పుడు దొంగనాటాకాలు ఆడడం ఎంత వరకు సమజసం మీరు శ్రీరంగ నీతులు చెప్తున్నార ని అన్నారు. మీకు దమ్ముంటే కందుకూరు సొసైటీ బ్యాంక్ కు రండి రికార్డులైతే ఉంటాయ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తే రైతులకు పండ్లు కూరగాయలు అమ్మడానికి ఈరోజు ఇబ్బంది అయింది అని మాట్లాడి కందుకూరులో మీరు అనవసరంగా రైతు ధర్నా పేరుతో నిర్వహించారన్నారు. ఆనాడు హూడా పేరుతో అందరికి పర్మిషన్‌లు ఇచ్చి ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ హైడ్రా పేరుతో అక్రమ నిర్మాణాలు కూల్చివసుతుంటే పేద ప్రజలను రెచ్చగొట్టి ప్రజల బదలామ్ చేస్తున్నారని అన్నారు. కానీ ఇది ప్రజలకు మేలే జరుగుతుందని ఈసందర్భంగా గుర్తు చేస్తారు. ఏక కాలంలో ఎన్నికలైనా కొద్ది రోజులు పెద్ద ఎత్తున ఋణ మాఫీ చేసి రైతాంగానికి వెన్ను దండుగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు



ఋణ మాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ ఇక్కడి రైతులు కృతజ్ఞలు తెలుపుతుంటే మహేశ్వరం నియోజకవర్గంలో సబితమ్మకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాదని తెలిసి కల్లిబొల్లి మాటలు అల్లుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, బొక్క భూపాల్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్,లచ్చానాయక్, వకంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, వినోద్ చారీ, నర్సింహ చారీ, సురసాని వీరారెడ్డి, రామ్‌రెడ్డి, ఎండి రహీమ్, భాస్కర్, దేవేందర్, రవీందర్, బొమ్మకూరు ప్రశాంత్,సోలిపేట అమరేందర్‌రెడ్డి, కాల్వ శ్రీనివాస్,గాదే కుమార్, జాపాల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రాధాకృష్ణ ట్రస్ట్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండ గ్రామపంచాయతికి చెందిన ఇస్లావత్ మోతి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం రాత్రి మరణించడం జరిగింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్, కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శనివారం గానుగుమర్లతాండకు చేరుకొని మోతీ మృతదేహానికి పూమాలలు వేసి నివాళులర్పించి ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మోతి కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శారద పాండు, మాజీ వార్డు సభ్యులు శ్రీను, భీమన్, చందు, స్థానిక నాయకులు సూర్య, కిషన్, రవి, మహేష్, చందర్, అంజి, జగన్, దేవుల, లక్ష్మణ్, నవీన్, దే శ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): తెలంగాణలోని అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అధికారం కోల్పోయిన బెంగతో విపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను పక్కనబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు. కడ్తాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి మాట్లాడుతూ గత పదేండ్ల కాలంగా ప్రభుత్వ భూములు, చెరువు కుంటలకు రక్షణ లేకుండా పోయిందని, రేంత్ సర్కార్ చేపట్టిన అక్రమ కట్టడాల కూల్చివేతలతో బిఆర్ఎస్‌కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు చెరువు కుంటలను ఆక్రమించిన నిర్మించుకున్న ఫామ్‌హౌజ్‌లు కూల్చివేతకు గురవుతాయనే భయంతోనే ప్రజలను రెచ్చగొడుతూ కాంగ్రెస్‌పై బురదజల్లజూస్తున్నట్లు విమర్శించారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులకు అధికారం లేదన్న అక్కస్సుతో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ రైతులపై కపటప్రేమ చూపిస్తున్నారన్నాని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకొని రైతులకు కేవలం లక్ష రూపాయల రుణమాఫీ కూడ సక్రమంగా చేయలేదన్నారు. అదేవిధంగా గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రజలకిచ్చిన హామీలను విస్మరించి నియంత పాలనతో సంక్షేమ పథకాలను విస్మరించిన విషయం తెలంగాణ ప్రజలు మర్చిపోలేదని శ్రీనివాస్‌రెడ్డి గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధకారంలోక వచ్చిన ఆరు నెలల్లోనే ఇచ్చిన హామిల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు 10 లక్షల రూపాయల లోపు రాజీవ్ ఆరోగ్య బీమా, 500 రూపాయలకు వంటగ్యాస్ సిలిండర్, వడ్లకు 500 బొనస్, 200 యూనిట్ల ఉచిత కరెంటుతో పాటు అర్హులైన రైతులందరిక 2లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. మిగతా రైతులందరికీ త్వరలోనే రెండు లక్షలు, రెండు లక్షల రూపాయలకు పైగా ఉన్నా రుణాల మాఫీకి ప్రభుత్వం కట్టుబడి వుందని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. కొందరు రైతులకు బ్యాంకులు, రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డుల్లో తప్పిదాల వల్ల రుణమాఫీ జరుకపోవడాన్ని అర్ధం చేసుకున్న రైతులు ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో కుటుంబ నిర్ధారణ చేసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ నేతలు మాత్రం ప్రజలతో పాటు రైతులను రెచ్చగొట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నట్లు డిసిసి అధికార ప్రతినిధి విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతున్నదని, విపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు విశ్వసించేస్థితిలో లేరని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేంలో కాంగ్రెస్ నాయకులు నేనావత్ బీక్యనాయక్, బీచ్యనాయక్, వెంకటేష్, లక్ష్మయ్య, ఈరెడ్డి యాదగిరిరెడ్డి, మంకీ మహేష్, క్యామ రాజేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, కరోళ్ల రమేష్, మోగిళ్ల మహేష్, గండికోట మహేందర్, ఏరోళ్ళ మహేష్, మధు, విజేందర్ పాల్గొన్నారు.

## మంత్రిగారు బహదూర్ గూడ రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించండి



శంషాబాద్, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 05) : శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్ గూడ గ్రామంలో ఎంతో కాలంగా రైతులకు ఇబ్బంది పడుతు తీరని కోరికగా మారిన తమ భూముల పట్టా పాసు పుస్తకాల సమస్యను తీర్చాలని బహదూర్ బహదూర్ గూడ గ్రామానికి చెందిన నాయకులు రైతులు తెలంగాణ ఐటి మినిస్టర్ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి అయినా దుద్దిల్ల శ్రీధర్ బాబు కు శంషాబాద్ నూతన మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. అందుకు మంత్రి శ్రీధర్ బాబు ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి మీ సమస్యకు పూర్తి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్ బహదూర్ గూడ మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దేవునిఎర్రవల్లి పాఠశాల అభివృద్ధి కృషి చేస్తాం

– స్కూల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 5) ః దేవునిఎర్రవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేస్తుందని స్కూల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. శనివారం దేవునిఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలతో పాటు గ్రామ పెద్దలు, యువకులు విద్యా అభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాభివృద్ధికి సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతులు కల్పించేందుకు పాఠశాల అభివృద్ధి కమిటీని నియమించారు. నూతన కమిటీ స్కూల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా సామ రంగారెడ్డి, ఉపాధ్యక్షులు కరికే శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎదిరే రమేష్, ట్రెజరర్ మాణిక్యంగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీతో సమావేశమై పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచాలని, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని విద్యార్థులకు ఆటలు నేర్పుటకై ఒక విద్యావాలంటీర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా పాఠశాల స్పోర్ట్స్ యూనిఫామ్, షూతో పాటు నాణ్యమైన విద్యనందించేందుకు సహకరిస్తామన్నారు. కమిటీ సభ్యులకు ప్రధానోపాధ్యాయులు రాములు, వీరయ్య అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, జంగయ్యగౌడ్, శివయ్య, కరికే సత్యనారాయణ, బేగరి అరుణ్‌కుమార్, ఈశ్వర్‌జి, కమిటీ సభ్యులు, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

# పండగ సాయన్న స్ఫూర్తితో ముందుకుసాగాలి

–ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్‌ముదిరాజ్





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 5) ః రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పండగ సాయన్న అని తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. పండగ సాయన్న విగ్రహావిష్కరణ వార్షిక ఉత్సవాన్ని చేవెళ్ల పట్టణ కేంద్రంలో మండల అధ్యక్షులు ఊరడి నర్సింలుముదిరాజ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బీద ప్రజల కోసం పండగ సామన్న ప్రాణాలను తెగించి పోరాటం చేశారని, పండగ సాయన్న ఉన్నవాళ్లను కొట్టి లేనివారికి ఇచ్చారని తెలిపారు. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ స్పందించేవారని ఈసందర్భంగా గుర్తు చేశారు. పేదల కోసం నిరంతరం పాటుపడిన పండగ సాయన్న స్ఫూర్తితో ముందుకుసాగాలని సూచించారు. పండగ సాయన్న గొప్ప వ్యక్తి అని, ఆయన చరిత్ర పుసకాల్లో ఉండకపోవడం బాధాకరమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నీలం మధు, భీంభరత్, సున్నపు వసంతం, సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల ఏఎంసీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మన ముదిరాజ్ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి మల్లేష్, ముదిరాజ్ సంఘం బైరిమోని మల్లేష్, చేవెళ్ల మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఊరడి నర్సింలుముదిరాజ్, షాబాద్ మండల అధ్యక్షులు లింగంముదిరాజ్, శంకర్‌పల్లి అధ్యక్షులు శ్రీనివాస్‌ముదిరాజ్, మొయినాబాద్ అధ్యక్షులు యాదయ్య ముదిరాజ్, నాయకులు శ్రీరాములు, యాదయ్య, మహేందర్, రాంచెందర్, యువరాజ్, శ్రీనివాస్, వెంకటేశ్, రాములు, అంజయ్య, వెంకటయ్య, మాసయ్య, మైసయ్య, లింగం, గణేష్, శ్రీకాంత్, గోపాల్, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

# గౌరెల్లిలో శ్రీ స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

## చైర్మన్‌గా నెల్లూరి రాజు, వైస్ చైర్మన్‌గా చెంచల శ్రీనివాస్



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్-05) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గౌరెల్లి గ్రామంలోని శ్రీ స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆయల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఎండోమెంట్ అధికారి ప్రణీత్ ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో నిర్వహించిన ఈ ఎన్నికలో ఛైర్మన్‌గా నెల్లూరి రాజు, వైస్ చైర్మన్‌గా చెంచల శ్రీనివాస్, డైరెక్టర్లుగా గ్యార దివ్యదాస్, నిరుడి రాజు, శెట్టిగారి రాజేష్ ఎన్నికైయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులకు ఎండోమెంట్ అధికారి ధృవపత్రాలు అందజేసి వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ నెల్లూరి రాజు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా తమ పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. అన్ని వర్గాలతో సమన్వయం చేసుకొని ఆలయంలో అన్ని సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామన్నారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా జరిపిస్తామన్నారు. భక్తుల మనోభావలు దెబ్బతినకుండా ఎండోమెంట్ నిబంధనల ప్రకారం ఆయలంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తనను ఆయల ఛైర్మన్‌గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలు, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకుడు గ్యార మల్లేష్, చిత్రం కృష్ణ మహిళా సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యాన్ని రగిలించేదే ప్రజా నాట్యమండలి : పల్లె నరసింహ



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్-05) : సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలు, దోపిడీల పై స్పందిస్తూ ప్రజల్లో చైతన్యాన్ని రగిలించేది ప్రజా నాట్యమండలని ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ అన్నారు. తెలంగాణ ప్రజానాట్య మండలి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షతన శనివారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ పరిధిలోని రావినారాయణ రెడ్డి కాలనీ ఫేస్-2లో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, రంగారెడ్డి జిల్లా భాద్యులు ముత్యాల యాదిరెడ్డి హాజరైయ్యారు. ఆగస్టు 7వ తేదిన రవీంద్ర భారతీలో జరిగిన ప్రజా కళల పండుగ సందర్భంగా కళాకారులకు ఇవ్వడానికి కుదరని ప్రశంసా పత్రాలు ఈ రోజు అందజేశారు. ఈ సందర్భంగా పల్లె నరసింహ, ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా నాట్య మండలి భారత కమ్యూనిస్టు పార్టీకి ఒక ఉత్తేజాన్ని, కొత్త నడవడికను అందిస్తూ ముందుకెళ్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై పేద, మధ్య తరగతి ప్రజల్లో తమ పాటల ద్వారా చైతన్యాన్ని రగిలిస్తూ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులే ముందుండి రాష్ట్ర సాధనకు కృషి చేశారన్నారు. అలాంటి కళాకారులకు ప్రభుత్వమే కాపాడాలని, కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు కోరారు. వృత్తి కళాకారులకు ప్రభుత్వమే శిక్షణను ఇప్పించి కళలను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రజా పోరాటాల్లో మహిళలకు జరిగే అన్యాయాలను, రైతులకు గిట్టుబాట ధరలను, నిరుద్యోగులకు ఉద్యోగాల కెటాయింపులో ప్రజానాట్యమండలి ముందుండి పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదకుల ఇండ్లు ఇవ్వాలని జరుగుతున్న పోరాటంలో తమ పాటల ద్వారా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ముచ్చ పోతురాము, ఆర్ఎన్ఆర్ కాలనీ ఇంఛార్జీ చిర్ర శేఖర్, కాలనీ సహాయ కార్యదర్శి నిరంజన్, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు హరిసింగ్ నాయక్, ప్రజా నాట్యమండలి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు మానస, జిల్లా కోశాధికారి పగడాల మహేందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమంలో పాల్గొన్న అందెల శ్రీరాములు

## ★నియోజకవర్గం అభివృద్ధిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభివృద్ధిని గాలికి వదిలేసారు



బాలాపూర్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 05): బడంగ్పేట్ కార్పొరేషన్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి కార్యాలయంలో కార్పొరేషన్ సభ్యత్వం నమోదు కన్వీనర్ బడంగ్పేట్ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు రాజకీయాలు చేస్తూ మహేశ్వరం ప్రాంతాన్ని అభివృద్ధిని గాలికి వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీతోనే మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రజలు కూడా భారతీయ జనతా పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. ప్రతి బూత్ లో 100కు పైగా సభ్యులను బిజెపి కుటుంబంలోకి సభ్యత్వ నమోదు ద్వారా ప్రతి ఒక్కరూ చేర్చాలని పేర్కొన్నారు. అలా చేయడం ద్వారా బూత్ స్థాయి లో పార్టీ పటిష్టంగా అవుతుందని తెలిపారు. బడంగ్పేట్ కార్పొరేషన్ లో అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ రానున్న రోజుల్లో అవతరించబోతుందని ఆ లక్ష్యం కోసం మనందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , కార్పొరేటర్లు దడిగ శంకర్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, తర్రే మల్లేష్ యాదవ్, జక్కిడి మధుసూదన్ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, రాజు ముదిరాజ్, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి జోరాల ప్రభాకర్, ఏనుగు రాంరెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, ఓబిసి మోర్చా నాయకులు లాలం సందీప్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులు నివేదిత, మంగపతి, సాయి సంతోష్, నర్సింగ్ యాదవ్, క్యారగారి అరవింద్, మధు, ప్రవీణ్ గౌడ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే దోహదం - కరాటే మాస్టర్ శివకృష్ణ



కొత్తూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): సమాజంలో రోజు రోజుకు చోటుచేసుకుంటున్న దాడులు, అసాంఘిక శక్తుల ఆగఢాల నుండి ప్రతి ఒక్కరు రక్షణ పొందేందుకు కరాటే సాధన ఆవశ్యమని తిమ్మాపూర్ కరాటే మాస్టర్ శివకృష్ణ అన్నారు. బాలబాలికలు, మహిళలు కరాటే సాధనతో ఆత్మస్థైర్యం పొంది ఆకతాయిలు, దొంగల నుండి తమను తాము రక్షించుకునేందుకు వీలుంటుందని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో యువతీ యువకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శివకృష్ణ మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడంతో మనని మనం రక్షించుకోవచ్చుని, మనని మనం రక్షించుకున్నప్పుడే ఎదుటివారిని కూడా ఆపదల నుండి రక్షించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమంలో చిన్నారి బాలబాలికలు చేసిన కరాటే విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యువతీ, యువకులు, చిన్నారి బాలబాలికలు పాల్గొన్నారు.



# కన్నులపండువగా కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రోత్సవాలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో దేవీశరన్నవరాత్రోత్సవాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. ఈనెల 12 వరకు కొనసాగే ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మూడోరోజు శనివారం భక్తులకు అన్నపూర్ణాదేవి అలంకారంతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవమండపంలో అమ్మవారిని స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దుర్గాభవానీ దీక్షా భక్తులు యాచారపు కాటంరాజుగౌడ్ ఆధ్వర్యంలో భక్తులు, యాచారపు బిక్కుగౌడ్, ఆదిమళ్ళగిరి, యాచారపు సందీప్‌గౌడ్, యాచారపు శేఖర్‌గౌడ్, మొకురాల మయాచారి, దండు కార్తీక్ గౌడ్, బాల భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి నాయకులు, గ్రామస్థులు దండు శ్రీనివాస్ గౌడ్, మురుపోజు లక్ష్మణాచారి, యాచారపు రాములు గౌడ్, సిర్సవాడ లక్షమయ్య, మురుపోజు ఐశ్వరాచారి, సురకారపు జంగయ్య, మునుకుంట్ల ప్రవీణ్‌గౌడ్, మురుపోజు అరవింద్ చారి, కడారి మహేందర్ రెడ్డి, సురకారపు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సహాయకులకు మోటార్ మరమ్మత్తులపై శిక్షణ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): మాడ్గుల మండల పరిషత్ కార్యాలయ సమావేశభవనంలో మండలంలోని 33 గ్రామపంచాయతిల పరిధిలోని మిషన్ భగీరథ మంచినీటి సహాయకులకు ఈనెల3న ప్రారంభమైన శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నది. కార్యక్రమంలో భాగంగా భగీరథ పథకం మండల ఏఇఇలు గాలి శ్రీనివాస్, సాయిధీరజ్‌ల ఆధ్వర్యంలో శనివారం మంచినీటి సహాయకులకు తాగునీటి మోటార్ల మరమ్మత్తులు, పైప్‌లైన్ లీకేజీలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పద్మావతి, ఆయా గ్రామపంచాయతిలకు చెందిన మల్టీపర్పస్ వర్కర్లు, మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

# దుర్గామాత అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## - ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 05): దుర్గామాత అనుగ్రహం చేకూరి ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు పాపిశెట్టి రాము ఆకాంక్షించారు. ప్రజలంతా దేవీశరన్నవరాత్రోత్సవాలను కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జరుపుకోవాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలోని సురసముద్రం చెరువుకట్టపై ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపాన్ని శనివారం పాపిశెట్టి రాము, శ్వేత దంపతులు కుటుంబీకులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా బాలత్రిపురాసుందరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాతను ఉత్సవకమిటి సభ్యులు, భక్తులతో కలిసి వారు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదల నుండి రక్షించే ఆది పరాశక్తి దుర్గామాత అన్నారు. అమ్మవారి ఉత్సవాలు ఈనెల 12వరకు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలంతా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి ఆమె కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రాము కుటుంబసభ్యులు పాపిశెట్టి కౌసల్య, కుమారస్వామి, పాపిశెట్టి కళ్యాణి, అరవింద్, కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు మొక్తాల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, గంజి వెంకటేష్, చెన్నంశెట్టి మల్లేష్, శ్రీకాంత్, కొప్పు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామి జయంతిలో పాల్గొన్న పారిజాత

★స్వర్గీయ గడ్డం వెంకటస్వామి సేవలు ఎంతోమందికి ఆదర్శ



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 05): స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతి కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... ఎంతోమంది పేదలకు అండగా ఉండి సేవలు అందించిన వెంకటస్వామి జయంతి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. దాదాపు కొన్ని దశాబ్దాలుగా లోక్సభ సభ్యులుగా రాష్ట్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు ఎంతో మందికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ రఘు, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్ద భావి శ్రీనివాసరెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, డి ఈ ఈ జ్యోతి రెడ్డి, నాయకులు రాళ్ళగూడెం శ్రీనివాస్ రెడ్డి, బంగారు ప్రభాకర్, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండిలో వైభవంగా దేవీశరన్నవరాత్రోత్సవాలు





కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): కడ్తాల్ మండలం మైసిగండిలో దసరా దేవీశరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొన సాగుతున్నాయి. ఈనెల 12వరకు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం దుర్గామాత భక్తులకు గాయత్రి అలంకారంతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మైసిగండి మైసమ్మ దేవత, రామాలయం,శివాలయం ఫౌండర్ ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, ఆలయ అర్చక ఉద్యోగులు, భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక ఉద్యోగులు, నిర్వాహకులు భాస్కర్, అరుణ్, కృష్ణయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణనాథుని లడ్డు దేశ ప్రధానికి అంకితం చేయటానికి వెళ్ళిన కోలన్ శంకర్ రెడ్డి

★రాజధాని ఎక్స్ ప్రెస్‌లో ఢిల్లీకి బయలుదేరిన కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 05):ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ లడ్డు మహిమ అందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం బాలాపూర్ లడ్డు తీసుకొని లడ్డు విజేత 30 ,1000 కైవసం చేసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేత, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి ఆ లడ్డును దేశ ప్రధాని నరేంద్ర మోడీకి అందజేయడానికి రాజధాని ఎక్స్ప్రెస్ రైలు ద్వారా సికింద్రాబాద్ నుండి మిత్రులతో కలిసి లడ్డు తీసుకొని బయలుదేరారు. ఈ సందర్భంగా బిజెపి నేత ,లడ్డు విజేత, కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ చారిత్రక బాలాపూర్ గణేష్ లడ్డూను ప్రధాని మోడీకి ఇవ్వడమే తన ధర్మం అన్నారు. మోడీ దేశం కోసం దేశ ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధికి దేవుడు ఆయనకు మరింత శక్తి సామర్థ్యాలు కల్పించాలని దేవుడిని వేడుకుంటూ లడ్డును అందజేయడానికి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. తనతో పాటు రాష్ట్ర బిజెపి నాయకులు డి. శ్రీనివాస్ గాజుల మధు, నీలా రవి నాయక్, శ్రవణ్ కుమార్, అభిమానులు తదితరులు వెళ్లారు.

## చిత్తాపూర్ సీపీఎం శాఖ కార్యదర్శిగా శర్మేష్ ఎన్నిక



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05) : మండలంలోని చిత్తాపూర్ గ్రామ సీపీఎం శాఖ కార్యదర్శిగా జిలమోని శర్మేష్ తిరిగి రెండవ సారి ఎన్నికయ్యారు. శనివారం చిత్తాపూర్‌లో కామ్రేడ్ కూర రాములు ప్రాంగణంలో శాఖ మహాసభ నిర్వహించారు. ముందుగా సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శర్మేష్ మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజా సమస్యలే ఎజెండాగా ముందుకు సాగుతామని చెప్పారు. నాపై నమ్మకంతో తిరిగి రెండవ సారి శాఖ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు పార్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య, జిల్లా నాయకులు రావుల జంగయ్య, గోరెంకల నర్సింహ, పార్టీ సభ్యులు గ్యార జంగయ్య, బి. రమేష్, ఏర్పుల రాకేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని కడ తేర్చిన కసాయి తనయుడు



శంషాబాద్, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 05) : కన్న కొడుకే కాలయముడై కన్న తండ్రిని కడితే ఘటన శంషాబాద్ లో చోటుచేసుకుంది. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇంద్ర నగర్ దొడ్డి ఊట్‌పల్లి గ్రామంలో ఒక మగ వ్యక్తి హత్యకు గురైనట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా వెంకటేశ్వర కాలనీ, ఇంద్రనగర్ దొడ్డి వద్ద ఒక ఇంటిలో మంచంపై ఒక మగ వ్యక్తి మృతదేహం కనిపించింది. అక్కడే శ్రీమతి కావలి గౌరమ్మ భర్త సతీష్ వయస్సు: 35 సంవత్సరాలు కూలీ ఊట్పల్లి గ్రామం, శంషాబాద్ మండలం అను ఆమె నుండి అందిన ఫిర్యాదు మేరకు శుక్రవారం సాయంత్రము 4 గంటలకు తన తండ్రి ఆకుల రాములు తండ్రి సాయిలు, వయస్సు: 52 సంవత్సరాలు, అను అతన్ని తన సోదరుడు ఆకుల శివ కుమార్, వయస్సు: 25 సంవత్సరాలు అను అతను ఊట్పల్లి గ్రామంలోని తన అత్త సువర్ణ ఇంటీ వద్ద జరిగిన గొడవలో గొడ్డలితో తన తండ్రిని హత్య చేశాడని పేర్కొంది. ఆమె తండ్రి రోజూ మద్యం సేవించడం వల్ల అతనికి మరియు ఆమె సోదరుడికి మధ్య తరచూ గొడవలు జరిగేవి అని తెలిపి, అట్టి గొడవల వల్లనే హత్య చేసినట్టు పేర్కొని ఇట్టి విషయం మీద చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## యూసఫ్‌గూడాలో సీఎంఆర్ఎఫ్ చెక్‌లు పంపిణీ



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; యూసఫ్ గూడా కార్పొరేటర్‌బండారి రాజ్ కుమార్ పటేల్ యూసఫ్ గూడ డివిజన్ శ్రీ కృాఎష్ణా నగర్ ఏ,బి,సి బ్లాక్ లు, లక్ష్మీ నరసింహ నగర్ లోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అందజేసారు. సాయికుమార్ కి రూ 28,000/-,బిశకుంతల కు రూ 60,000/-, అలియాబేగం కి రూ 10,000/-,సీతారాములు కి రూ 21,000/-,సాంబశివరావు కి రూ 41,000/-సంధ్యారాణి కి రూ 60,000/-,కెజనార్ధన్ కి రూ 22,500/-,టిసత్యనారాయణ కి రూ 10,500/-,సువర్ణ కి రూ 19,500/-,రజియా సుల్తానా కి రూ 8,500/-,ఎండి సోఫి హైమద్ కి రూ 33,000/-ప్రమోద్ సింగ్ కి రూ 33,000/-సయ్యద్‌నజీర్ కి రూ 30,000/-ఎస్‌సుధా కి రూ 36,000/- 14 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల్లో కార్పొరేటర్ మార్నింగ్‌వాక్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ శనివారం ఉదయం మార్నింగ్‌వాక్ కార్యక్రమాన్ని నిర్వహించి, స్థానిక సమస్యలపై ఆరా తీశారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా డివిజన్ పరిధిలోని శారదా నగర్ లో కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ వెంకట్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఒక్క ఫోటో రూ.1000?!'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : రవీంద్రభారతిలో ప్రైవేట్ ఫోటోగ్రాఫర్లు రెచ్చిపోతున్నారు. రవీంద్రభారతిలో కార్యక్రమాలు నిర్వహించే వారికి, ఆ కార్యక్రమంలో పాల్గొనే అతిథులకు చుక్కలు చూపిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలనూ వదలరు ఇక సామాన్యుల పరిస్థితి దారుణం .ఒక్క ఫోటో తీసి రూ.1000 డిమాండ్ చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. ఈ పరిస్థిలు మారేందుకు రవీంద్రభారతి హెచ్చరిక బోర్డులు పెట్టినా ఫేక్ రిపోర్టర్లు, యూట్యూబర్స్. ఈ పేపర్స్ తో పాటు ప్రైవేట్ ఫోటోగ్రాఫర్లు కార్యక్రమ నిర్వాహకులకు, ఆ కార్యక్రమాల్లో పాల్గొనే అతిథులకు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల కార్యకర్తలకు తలనొప్పిగా తయారయ్యారు.

## సౌత్ ఇండియా షాపింగ్ మాల్ దసరా ఆఫర్లు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: పండగ అనగానే పదిమందిని సంతోషపెట్టడం మన సంస్కృతిలో భాగం. ఈ నేపథ్యంలో నంబర్ వన్ షాపింగ్ .. నంబర్ వన్ సేవింగ్ షరతులు లేని ఆఫర్లు అధికమైన సేవింగ్స్ నినాదంతో ప్రసిద్ధికెక్కిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు ఈ దసరా ఆఫర్ల పండగగా భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. కస్టమర్ల నుండి విశిష్ట స్పందన లభించిందన్నారు. ఇందులో భాగంగా మహిళలు మక్కువ పడే వివిధ రకాల శ్రేణులకు చెందిన వైవిధ్యభరితమైన పట్టుచీరలు, ఫ్యాన్సీపై, అదే విధంగా పురుషులకు హుందాను అందించే మెన్స్ వేర్‌పైన, చిన్నారులు ఇష్టపడే కిడ్స్ వేర్‌పైన అద్భుత ఆఫర్లు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ డెబిట్ కార్డు, ఇఎమ్ఐ పై అప్‌టు 10,000 ఇన్‌స్టంట్ డిస్కౌంట్ ప్రకటించారు. అన్నిరకాల వారికీ, వర్గాల వారికీ అందుబాటు ధరల్లో లభిస్తున్న నాణ్యమైన వస్త్ర శ్రేణితో దసరా పండగను చేసుకోవాల్సిందిగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అధినేతలు తమ కస్టమర్లకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ దేవీ నవరాత్రుల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సంస్థ యాజమాన్యం మాట్లాడుతూ కస్టమర్ల కోసం ప్రత్యేకమైన తమ షోరూమ్‌లో శారీస్ వేర్, మెన్స్‌వేర్, లేడీస్ వెస్టన్ వేర్, కిడ్స్ వేర్, చుడీదార్స్, దసరా, దీపావళి సందర్భంగా ప్రతి రోజూ అద్భుతమైన కలెక్షన్లు అతితక్కువ ధరలకే లభిస్తాయని వివరించారు.

## అన్నపూర్ణదేవి అలంకరణలో వెంగళరావు నగర్ అమ్మవారు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళ రావునగర్‌లోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఈవో స్నేహలత ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ మేరకు ఆలయంలోని అమ్మవారు శనివారం శ్రీ అన్నపూర్ణదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా చేపట్టిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయంలో నిత్యం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈవో స్నేహలత తెలిపారు. వేడుకల్లో అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు



# ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో పట్టుబడ్డ వాహనాలకు వేలం పాట

★ఎక్సైజ్ సి.ఐ బద్యనాథ్‌చౌహాన్ ఆధ్వర్యంలో చేపట్టిన వేలంపాటకు సరూర్‌నగర్ డిపిఇఓ ఉజ్వలరెడ్డి హాజరై పర్యవేక్షణ ★73 కేసుల్లో పట్టుబడ్డ 128.4 లీటర్ల నాటుసారా, 5.86 లీటర్ల లిక్కర్, 4.55 లీటర్ల బీర్ల ధ్వంసం ★వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యనాథ్ చౌహాన్






ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆమనగల్లు , మాడ్గుల,కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో ఎక్సైజ్ అండ్ ప్రొహిబీషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో పట్టుబడ్డ వాహనాలకు శనివారం వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యనాథ్ చౌహాన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి సరూర్‌నగర్ ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్ శాఖ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమీషనర్ ఉజ్వలరెడ్డి హాజరై వేలం పాట కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయా మండలల్లో నమోదైన 73 కేసులకు సంబంధించి నిర్వహించిన వేలంపాటలో ప్రభుత్వ నిర్ణీత ధర 24వేల రూపాయలు ఉండగా వేలం పాటలో గరిష్టంగా 45వేల రూపాయలకు వాహనాల వేలం ద్వారా ఆదాయం సమకూరినట్లు సి.ఐ బద్యానాథ్ చౌహాన్ వెల్లడించారు. అదే విధంగా ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆయా మండలాల్లో వివిధ కేసుల్లో పట్టుబడ్డ 128.4లీటర్ల నాటుసారా, 5.86 లీటర్ల లిక్కర్, 4.55 లీటర్ల బీర్లను ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో డిప్యూటీ కమీషనర్ ఉజ్వళరెడ్డి సమక్షంలో ధ్వంసంచేయడం జరిగిందని ఈ సందర్భంగా సి.ఐ తెలిపారు. ఈ వేలం పాట కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్.ఐలు కృష్ణప్రసాద్, అరుణ్‌కుమార్, స్వప్న, క్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : కెఎల్ఆర్

★గాయపడ్డ నాయకులను పరామర్శించిన కెఎల్ఆర్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోంబరు 05):కాంగ్రెస్ పార్టీలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం మంగలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంఖాల్‌కు చెందిన శివగళ్ల యాదయ్య, గంగారాం తండాకు చెందిన సీనియర్ నాయకులు పాండు నాయక్ లను కెఎల్ఆర్ పరామర్శించారు.ఇటీవల గాయపడ్డ వారిద్దరిని ఇళ్లకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలసుకున్నరు.ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ..
తాను అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.
కార్యకర్తలకు, నాయకులకు ఏదైనా జరిగితే ఎల్లవేళ్లల అండగా ఉంటానని కేఎల్ఆర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, అందుగుల సత్యనారాయణ, పాండురంగారెడ్డి, రఘుపతి, రాజునాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి సహాయకులకు పైప్‌లైన్ మరమ్మత్తులపై శిక్షణ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): ఆమనగల్లు మండలంలోని అన్ని గ్రామపంచాయతిలలో మషన్‌భగీరథ పథకంలో పనిచేస్తున్న మంచినీటి సహాయకులు, మల్టీపర్పస్ వర్కర్లకు కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం శనివారం మూడవ రోజుకు చేరింది. మిషన్‌భగీరథ ఏఇఇ శరత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాంనుంతల రైతువేదికలో ఆమనగల్లు, కడ్తాల్ మండలాల మంచినీటి సహాయకులకు తాగునీటి పైప్‌లైన్, నల్లాల లీకేజీల మరమ్మత్తులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డి.ఇ.ఇ రామకృష్ణ, ఏ.ఇ.ఇలు శరత్, వాగ్ధేవీ, శ్రావ్య, ఏటిఓ కిరణ్‌కుమార్, ఆయా గ్రామపంచాయతిల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మాధవరావు ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ సంబురాలను అధ్యాపకురాళ్ళు, విద్యార్థినీలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో స్ధానిక సాయిరాం మెడికల్ షాపు అధినేత అధినేత పాపిశెట్టి రాము ముఖ్య అతిధిగా హాజరై పూజా కార్యక్రమాలతో బతుకమ్మ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకురాళ్ళు, విద్యార్థినీలు తెలంగాణ సంప్రదాయ ఆట,పాటలతో బతుకమ్మ ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణయ్య, వెంకటయ్య, జైపాల్, పర్వతాలు, లక్ష్మన్న, విష్ణు, రవి, సంతోష్ కుమార్, అధ్యాపకురాళ్ళు అలివేలు, నాగమణి, బోధనేతర సిబ్బంది శేఖర్, కిరణ్, రాజు, వేణు, సుశీలమ్మ , విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామి జయంతి..



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 05)ః మణికొండ మున్సిపల్‌లోని దివంగత నేత గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నరేందర్, గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ శ్రీధర్, డిఈ. సాయి శివ, ఎఈఈ. సంజయ్, టిపిఓ సంతోష్ సింగ్ మున్సిపల్ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా సిబిజె గోల్డ్ డైమండ్స్– శుభశ్రీ సిల్క్స్ ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: చందానగర్ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సిబిజె గోల్డ్ డైమండ్స్ పారంభోత్సవం శనివారం చందానగర్‌ని ముంచెత్తిన జన సందోహంతో ఘనంగా జరిగింది. ప్రముఖ సినీ తార కుమారి నిధి అగర్వాల్ చేతుల మీదుగా ప్రారంభించ బడింది. చందానగర్‌లో వైభవంగా, సిబిజె గోల్డ్ డైమండ్స్‌తోపాటు శుభశ్రీ సిల్క్స్‌ను ప్రముఖ సినీ తార కుమారి నిధి అగర్వాల్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీనటి నిధి అగర్వాల్ మాట్లాడుతూ చందానగర్‌లో గోల్డ్ డైమండ్స్ తో పాటు శుభశ్రీ సిల్క్స్ ప్రారంభోత్స వంలో భాగం కావడం ఎంతో సంతోషకరమని, ఇక్కడ లభించే సరికొత్త డిజైన్‌లు – వెరైటీ శారీస్ చాలా డిఫ్రెంట్ ఉన్నాయని వేరెక్కడా లభించవని, ఇక మొదటిగా తామే షాపింగ్ చేయాలని వచ్చిన కస్టమర్ల ఆనందానికైతే హద్దేలేకుండా పోయిందనీ, సిబిజెలో షాపింగ్ చేయడం ముఖ్యంగా స్త్రీలకు ఎంతో సంతోషంగా ఉటుందనీ అన్నారు.

## పెట్రోల్ బంకు ప్రారంభమైనా రోజు నుంచే పరేషాన్

★అల్మాస్గూడ పెట్రోల్ బంకులో మీటర్ రీడింగ్ లో మోసం




బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 05):మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్గూడ కమాన్ దగ్గర గత రెండు రోజుల క్రితం ప్రారంభం అయిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ లో మిటర్ రీడింగ్ లో భారీ మోసం జరుగుతుందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. లీటర్ పెట్రోల్ పోసుకుంటే 30 కిలోమీటర్లు కూడా మైలేజీ రావడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ఇదేంటి అని ఎవరైనా ప్రశ్నిస్తే రేపటి నుంచి డబ్బాలు తెచ్చుకోండి అంటూ సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని పలువురు వాహనదారులు పేర్కొన్నారు. కాగా పెట్రోల్ పంపు ఓపెనింగ్ కార్యక్రమానికి హాజరైన స్థానిక కార్పొరేటర్ ఒకరు వెయ్యి రూపాయలు పెట్రోల్ పోస్తే సుమారు 30 కిలోమీటర్ల మైలేజ్ తగ్గిందని పేర్కొనడం విశేషం. పెట్రోల్ పంపు ప్రారంభమైన రెండు రోజులకే పరిస్థితి ఇలా ఉంటే ముందు ముందు వినియోగదారులు భారీ ఎత్తున నష్టపోవాల్సి వస్తుందని సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## హిమగిరినగర్ కాలనీ జై మాతాజీ యూత్ ఆధ్వర్యంలో శాకంబరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు




గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05) : అమ్మవారి దేవీ నవరాత్రులను పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీలోని జై మాతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారు శనివారం శాకంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మేరకు కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. అమ్మవారికి భక్తులు భక్తి శ్రద్ధలతో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## శ్రీ గాయత్రిదేవి అలంకారముగా దర్శనం





మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోంబరు 05): దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో రెండవ రోజు శ్రీకాత్యాయిని దేవి అలంకారముతో భక్తులకు దర్శనం ఇచ్చిరు. శనివారం ఉదయం సుప్రభాత సేవ, పంచామృత అభిషేకము,సహస్రనామార్చన, గాయత్రిదేవి హోమాం మంత్ర పుష్పం,తీర్ధ ప్రసాద వితరణ,కుంకుమార్చన ,మహామంగళహారతి, తదితరు కార్యక్రమాలు నిర్వహించారు.పూజ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అల్లే కుమార్, పోతర్ల సుదర్శన్ యాదవ్, శ్రీనివాస్,శంకర్, నవీన్,సురేష్ అన్నదానం అల్లే సుజాత సత్తయ్య,ఈఓ మురళీకృష్ణ, అర్చకులు వీరేశం, రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచాల ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05) : మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి , రంగు రంగుల దుస్తులను ధరించి బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింభించేలా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మాన్య ముఖ్యఅతిథిగా హాజరై బతుకమ్మ పండుగ గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకలో కళాశాల అధ్యాపకులు మాధురి, అరుణ, రోడ, పూర్ణిమ, గీతారాణి, వంశీధర్, నాగిరెడ్డి, హనీఫ్, అనిల్ కుమార్, నాగేశ్వర్, నరేష్, భాష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.